జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 06 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 90 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:45 PM. దిన ఆనందాది యోగము : అమృత యోగము, ఫలితము: కార్యసిద్ధి , నూతన ఆభరణ వస్త్ర లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఫీజులు కట్టనందుకు ఇంత దాష్టీకమా!?

స్కూళ్లు పెట్టింది కేవలం ఫీజుల కోసమేనా?
ఢిల్లీలోని ప్రైవేట్ స్కూలుకు హైకోర్టు చివాట్లు

న్యూఢిల్లీ,జూన్5(ప్రజాజ్యోతి): ఫీజులు రాబట్టుకు నేందుకు విద్యార్థుల పట్ల దాష్టీకం ప్రదర్శించిన ఓ

మిగతా1 2లో..

## నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

నేటి విచారణకు హాజరు కానున్న ఎంపి ఈటల
9న హరీష్ రావు, 11న కెసిఆర్ విచారణకు హాజరు

హైదరాబాద్,జూన్5(ప్రజాజ్యోతి): తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పినాకి

మిగతా 2లో..

# స్థానిక ఎన్నికలకు కేబినేట్ ఆమోదం

- నెలాఖరులోగా లేదా జూలైలో స్థానిక ఎన్నికల నిర్వహణ
- ఉద్యోగుల డిఎ తదితర డిమాండ్లపై సానుకూలత
- ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమి
- కేబినేట్‌లో పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు



హైదరాబాద్,జూన్5(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగానే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా లేదా జూలైఓ ఎన్నికల నిర్వహణపై కసరత్తు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. కేబినెట్‌లో ప్రధానంగా లోకల్ బాడీ ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వర్షాకాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అలాగే కాళేశ్వరంపై 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్, 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్‌పై మంత్రుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకున్నారు. ఏపీలో పరిశ్రామికాభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని

మిగతా 12లో..

# స్ఫూర్తి లోపించింది

## నీతి ఆయోగ్ చర్చల ప్రభావం ఎంత?

### ఏటా మొక్కుబడిగా సమావేశాలు

### సిఎంల అభ్యర్థనలపై చర్యలు శూన్యం

న్యూఢిల్లీ,జూన్5(ప్రజాజ్యోతి): మొత్తంగా దేశంలో కేంద్రంలో ఏ పార్టీ అధికారం లో ఉన్నా సమావేశాలు, చర్చలు అన్నవి తూతూ మంత్రంగా సాగుతున్నాయి. సమావేశాలు, చర్చలు అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజల ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా సాగుతున్నాయి. అనేక సందర్భాల్లో నీతి ఆయోగ్ సమావేశాల్లో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు వివిధ సమస్యలపై నేరుగానే ప్రశ్నించారు. ఆయా రాష్ట్రాల సమస్యలను దేశం దృష్టికి తీసుకెళ్లారు. అయినా లాభం లేకపోవడంతో ఇక సమావేశాలకు హాజరు కావడం దండగ అన్న భావనలో ఉన్నారు. నీతి ఆయోగ్ ప్రారంభించి సమయంలో కనిపించిన స్ఫూర్తి లోపించింది. నీతి ఆయోగ్ ఏర్పాటు దశలో ప్రధాని మోడీ ఆనాడు చేసిన ప్రకటనకు భిన్నంగా ఈ పదకొండేదేళ్లుగా నీతి తప్పిన ఆయోగ్‌గా అవతరించింది. సహకార సమాఖ్య సూత్రాలకు అనుగుణంగా మొత్తం దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే ఆయా రాష్ట్రాలకు తగిన గౌరవం ఇచ్చి వారిని కూడా

మిగతా 2లో..

- నీతి ఆయోగ్ లక్ష్యాలను విస్మరించారు
- పదకొండేళ్లుగా నీతి తప్పిన ఆయోగ్‌గా అవతరణ
- రాష్ట్రాలను కలుపుకుని ముందుకు సాగని కేంద్రం



ప్రధానమంత్రి మోడీ సమక్షంలో... ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ భేటీలో పలు అంశాలపై చర్చ జరగడం అటుంచితే..పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కాలేదు. తెలుగు రాష్ట్రాలకు చెందిన సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చక్కగా ఇచ్చారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల సంక్షేమం అన్నది ఉమ్మడిగా నిర్ణయించి ముందుకు సాగాల్సి ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించడం లేదు. నీతి ఆయోగ్‌లోనూ ప్రధాని ప్రసంగానికే పెద్దపీట వేస్తున్నారు. హాజరైన సిఎంలు ప్రస్తావించిన అంశాలపై చర్చించడం లేదా, తదుపరి చర్యలు కానరావడం లేదు.

# హ్యుందాయ్ కార్ల మెగా టెస్ట్ సెంటర్

## తెలంగాణలో హ్యుందాయ్ భారీ పెట్టుబడులు

## 675 ఎకరాల్లో రూ. 8,528 కోట్లతో ప్రాజెక్టు



హైదరాబాద్,జూన్5(ప్రజాజ్యోతి): ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన దక్షిణ కొరియా ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ మోటారు కంపెనీ తెలంగాణలో కార్ల మెగా టెస్ట్ సెంటర్‌ను స్థాపించనుంది. దాని భారతీయ విభాగమైన హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్(హెచ్ఎంఐఈ) ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఈ పని చేయనుంది. ఇందులో ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతోపాటు

మిగతా 12లో..

# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

### ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి

### నెలలోపే నంబాల తరవాత మరో అగ్రనేత హతం

### సింహాచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన

రాయ్‌పూర్,జూన్5(ప్రజాజ్యోతి): మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు- భద్రతా బలగాలకు

మిగతా 12లో..



# ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాల ఉత్పత్తి

## హైదరాబాద్‌లో రఫెల్ ప్రధాన భాగాల తయారీ!

- టాటా, డసో మధ్య కుదిరిన ఒప్పందం
- మేక్ ఇన్ ఇండియాలో కీలక ముందడుగు
- ఏరో హబ్‌గా మారనున్న హైదరాబాద్




హైదరాబాద్,జూన్5(ప్రజాజ్యోతి): మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో మరో కీలక ముందడుగు పడింది. భారత వైమానిక దళంలో కీలకంగా వ్యవహరిస్తున్న రఫేల్ యుద్ధవిమానాల తయారీకి సంబంధించి టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్, ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్ సంస్థల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. రఫేల్ యుద్ధ విమానాలకు చెందిన ప్రధాన భాగాలు హైదరాబాద్‌లో తయారు చేయాలని రెండు సంస్థలు ఒప్పందానికి వచ్చాయి. రఫేల్ ఎయిర్ క్రాఫ్ట్ విడిభాగాలు ఫ్రాన్స్‌కు వెలుపల తయారు కావడం ఇదే మొదటిసారి. ఏరోస్పేస్ రంగంలో భారత్ గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందని చెప్పడానికి తాజా ఒప్పందాన్ని ఓ ఉదాహరణగా చెప్పవచ్చు. హైదరాబాద్‌లోని టీఏఎస్ రఫేల్ ప్రధాన భాగాలను తయారుచేయనుంది. యుద్ధ విమానాల తయారీలో మరింత వేగం పెంచేందుకు ఈ ఒప్పందం దోహదపడనుంది. 2028 ఆర్థిక సంవత్సరం నాటికి ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాలను ఉత్పత్తి చేసే లక్ష్యంతో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సంస్థ ఏర్పాట్లు చేయనుంది.

మిగతా 12లో..

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్

హుటాహుటిన ఎఐజి ఆస్పత్రికి తరలింపు
ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్న హరీష్‌రావు

హైదరాబాద్,జూన్5(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలోని జూబ్లీ హిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను వెంటనే గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు

మిగతా 2లో..

## పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మృతి

తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్ఆర్‌సి నోటీసులు

న్యూఢిల్లీ,జూన్5(ప్రజాజ్యోతి): పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాల ధారంగా తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ

..మిగతా 12లో

## తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు

- స్టేటస్ రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి
- ఆర్సీబి జట్టుకు సన్మానంపై పలు ప్రశ్నలు
- బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ
- తొక్కిసలాట ఘనటపై పోలీసుల కేసు నమోదు
- దర్యాప్తును సిఐడికి అప్పగించిన ప్రభుత్వం
- ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశం



బెంగళూరు,జూన్5(ప్రజాజ్యోతి): చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. మంగళవారం స్టేటస్ రిపోర్టును పరిశీలన చేస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. తొక్కిస్లాట ఘటనపై బెంగళూరు హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఘటనపై ప్రభుత్వానికి సంబంధించి వివరాలను అడ్వొకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. రెండున్నర లక్షల మంది స్టేడియం వద్ద చేరుకున్నారని..

మిగతా 2లో..

## ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక ఆందోళన

57మందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు
12మంది అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు



జోగులాంబ గద్వాల,జూన్5(ప్రజాజ్యోతి): గద్వాల జిల్లా రాజోలి మండలం, పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో 35 ఎకరాల్లో గాయత్రి ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళన కేసులో 57 మంది రైతులపై కేసులు నమోదు చేశారు. అందులో 12 మంది రైతులను గురువారం రిమాండ్‌కు తరలించగా 40 మంది రైతులు పరారీలో ఉన్నారని, 5 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణం దగ్గర 12 గ్రామాల రైతులు కంపెనీ నిర్మాణం చేపట్టే ప్రదేశంలో భారీ వాహనాలను, యంత్ర సామాగ్రిని, కూలీల పూరి గుడిసెలు, కంటైనర్లను తగులబెట్టి సుమారు రూ 40 లక్షల ఆస్తిని నష్టపరిచినట్లు- యజమాని మంజునాథ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికి 57 మందిపై కేసు నమోదు చేయగా 12 మందిని గురువారం అరెస్ట్ చేసి గద్వాల కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించారు.తెలంగాణ రాష్ట్రంలో నేటికి ఆంధ్ర పెత్తనం ఇంకా పోలేదనడానికి ఈ సంఘటనే నిదర్శనమని, పచ్చని పొలాలో

మిగతా 12లో..

# సంపాదకీయం

## పర్యావరణ విధ్వంసం ఆగేదెప్పుడు?

ఏటా జూన్ 5న పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నా....(ప్రయోజనాలు, విధ్వంసాల గురించి చర్చించుకుంటున్నా మార్పు మాత్రం కానరావడం లేదు. ఈ భూమి ఏమైతే మనకేంటి అన్న ధోరణిలో పాలకులు, ప్రజలు ఉన్నారు. ప్రకృతికి మనిషే ప్రథమ శత్రువుగా మారాడు. అదే మనలను విధ్వంసం చేస్తోంది. రకరకాల జబ్బులకు కారణమవుతోంది. అయినా మనలను మనం సంస్కరించుకోలేక పోతున్నాం. దుష్పరిణామాలపై మేల్కొనడం లేదు. సంస్కరించుకుని పయనించలేక పోతున్నాం. ఏటా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఉపన్యాసాలు ఇవ్వడం,మొక్కలు నాటడంతో పని పూర్తి చేస్తున్నాం. కానీ కార్యాచరణ కానరావడం లేదు. ప్రధానంగా ప్లాస్టిక్ భూతం కలిగిస్తున్న దుష్ఫలితాలపై చర్చించడం లేదు. ప్లాస్టిక్ మన జీవితంలో భాగంగా మారింది. దానిని బయటపడేయడంతో చేతులు దులుపుకుంటున్నాం. చెట్లను పూర్తిగా నరికేశాం. అసలు అడవులను పూర్తిగా నిర్మూలించాం. కొండలను పిండి చేసి వాటి మనుగడ లేకుండా చేస్తున్నాం. పశువులను కూడా బతకనీయ కుండా మనం ఆహారంగా తీసుకుంటున్నాం. అడవుల నరికివేత వల్ల జంతువులు పూర్తిగా తగ్గిపోయాయి. కోతులు గ్రామాలపై పడి ప్రజలను రక్కుతున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. పంటల కోసం విపరీతంగా రసాయన ఎరువులు వాడేస్తున్నాం. ఇవన్నీ మనకు క్యాన్సర్ లాంటి జబ్బులకు కారణం అవుతున్నాయి. ఇవన్నీ తెలిసీ జరుగుతున్న అతిపెద్ద పొరపాట్లు. అయినా మనకు జ్ఞానోదయం కలగడం లేదు. యూరోప్ దేశాల్లో ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తుంటే మనం మాత్రం విధ్వంసం సృష్టిస్తున్నాం. నదులను, చెరువులను మింగేస్తున్నాం. భారీ వర్షాలకురిసినప్పుడు ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోయాక కానీ మనకు తెలిసి రావడం లేదు. గతేడాది బుడమేరు, ఖమ్మం ఘటనలు ఇంకా మన కళ్లముందే కదలాడుతున్నాయి. ఏటా భారీ వర్షాలు కురిసినా లక్ష క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పడంలేదు. ఉత్తరాదిలో ముఖ్యంగా అసోం తదితరరాష్ట్రాల్లో అప్పుడే వరదలు మొదలయ్యాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడ్డారు. వరదనీరు సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతున్నారు. నదులు ఉప్పొంగినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. ఏటా కృష్ణా,గోదావరి జలాలు సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోవడం లేదు. ఏపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తడం ఆనవాయితీగా మారింది. బీహార్,గుజరాత్,అసోం ,కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగి పోతున్నా మేల్కొవడం లేదు. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో చెరువులను, కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం. నదీ ప్రవాహాలను సమర్థవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాల అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యం పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణవేత్తలు నెత్తినోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు,అడవుల విధ్వంసం, పట్టణీకరణ, అటవీ భూములను ఆటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్ ను ఆకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంకపర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ నేటికీ ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలూ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అక్షింతలను ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్లు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అసలు చేయాల్సిన లక్ష్యం కానరావడం లేదు. ఇటీవల ఆర్థిక నగరం ముంబయి మునుగులను గుర్తెరగాలి. ఇవన్నీ పర్యావరణ విధ్వంసానికి కారణాలుగా చూడాలి. వీటిని నిరోధించేలా మన కార్యాచరణ ఉంటే తప్ప భవిష్యత్ ఉత్పాతాలను తట్టుకోలేమని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు.

## చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

హైదరాబాద్,జూన్5(ప్రజాజ్యోతి): త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. చాలా చోట్ల ముళ్ల పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారు.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేథో మథన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేథో మధన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. ౯÷లంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు.మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు.1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారని అన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను , హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు.

# స్ఫూర్తి లోపించింది

మొదటిపేజీ తరువాయి..

ఇందులో భాగస్వాములను చేయాల్సి ఉంది. రాష్ట్రాలను కలుపుకుని ముందుకు సాగాల్సిన కేంద్రం ఆ దిశగా పనిచేయడం లేదు. మళ్లీ పాతపద్దతిలోనే సాగుతోంది. నీతి ఆయోగ్ లక్ష్యాలను విస్మరించారు. ఇక్కడ జరిగే చర్చలకు పెద్దగా ప్రాధాన్యం ఉండడం లేదు. ఇదే విషయాన్ని పలువురు సిఎంలు నిర్మొహమాటంగా చెప్పేస్తున్నారు.

అంతెందుకు ఒకే పన్ను విధానం అంటూ తీసుకుని వచ్చిన జిఎస్టీని సమర్థించిన ఆయా రాష్ట్రాల సిఎంలే ఇప్పుడు దాని బారినుంచి రక్షించాలని కోరుకుంటున్నారు. వివిధ రంగాలపై అది చూపిస్తున్న చెడు ప్రభావాన్ని విశ్లేషించు కోవాల్సిన కేంద్రం ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. ప్రజలు అనేక సందర్భాల్లో తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోవడం లేదు. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బును సొంత అవసరాలకు తీసుకోవ డానికి కూడా ఇబ్బంది పడటాన్ని గ్రామాల్లో ఇప్పటికీ చూస్తున్నాం. నగదు ఉపసంహరణపై ఎన్నో ఆంక్షలు పెట్టారు. ఇలాంటి వాటి వల్ల ప్రజలు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. ఆహారధాన్యాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇవన్నీ నీతి ఆయోగ్‌లో చర్చించడం లేదు. పార్లమెంటులో చర్చకు అవకాశం ఉండడం లేదు. మొత్తంగా పాలకులకు అధికారమే తప్ప ప్రజలు కనబడడం లేదు. ఎంపిలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం బదులు నానాటికి దిగజారుస్తున్నాయి. ప్రజల డబ్బు నీళ్లప్రాయంగా ఖర్చవుతోంది. రాజకీయాల్లో ఎదుటి పక్షాలను ఢీకొట్టేందుకు తమ తెలివిని ఉపయోగిస్తున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించ డంలో శ్రద్ధ చూపడం లేదు.రాజకీయ సంస్కరణలు రావాలి. పాలకుల తీరులో మార్పు రావాలి. ప్రజాధనం వృధా ఖర్చులకు కళ్లెం పడాలి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విసలాలకు ఖర్చు చేసుకుంటున్నారు. ఉమ్మడి ఎపి విడివడ్డ తరవాత జరిగిన ఆర్థిక విధ్వంసమే ఇందుకు కారణం. అభివృద్ధి పేరుతో చేసిన అప్పులకు నేతలను బాధ్యులుగా చేస్తే మంచిది. రాజ్యంగం ఏ మేరకు ఎంతవరకు అమలు సాధించామన్నది పాలకులుగా రాజకీయ పార్టీల నేతలు మననం చేసుకోవాలి. అందరికీ సమ న్యాయం అందుతుందా అన్నది చూడాలి. నేలవిడిచి సాము చేసే విధంగా దేశీయంగా ఉత్పత్తులపై దృష్టి పెట్టి స్వయం సమృద్ధి సాధించకుండా దావోస్ లాంటి వేదికలపై పెట్టుబడులకు వెంపర్లాడుతున్న విధానం పోవాలి. దేశీయంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని యువతను స్వయం సమృద్ధికి సన్నద్ధం చేయాలి. వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీసుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని గుర్తించాలి. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. ఆరోగ్యం అందని ద్రాక్షగా మారింది. విద్య విలాసవస్తువుగా మారింది. ఇలాంటి అసమానాతలను రూపుమాపేందుకు పాలకులు చిత్తశుద్దితో కృషి చేయడం లేదు. ఈ రంగాలకు కేటాయింపులు పెరగడం లేదు. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఆహారధాన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ఆలోచన చేయాలి. రాజకీయ దృక్కోణంలో కాకుండా అభివృద్ధి కోణంలో పాలన చేయాల్సిన విషయాన్ని పాలకులు వంటబట్టించు కోవాల్సి ఉంది. ఐదేళ్ల అధికారంలోకి రాగానే మరో ఐదేళ్ల గద్దెపై ఉండడ మెలా అన్న ఆలోచన చేయడం వల్లనే భారత్ కూడా ఇంకా దారిద్ర్యం, నిరక్షరాస్యత, వసతుల కొరత, ఆహారధాన్యాల కొరతతో అలమటిస్తోంది. ఇదంతా పాలకుల దృష్టి లోపంగా చూడాలి. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి.వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్లడబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ప్రజలకు అందని నగదు రాజకీయ పార్టీలకు మాత్రం లభిస్తోంది. ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. నీతి ఆయోగ్‌ను బలోపేతం చేస్తూ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఉమ్మడిగా ముందుకు సాగాల్సి ఉంది.




## తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి..

తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందారని.. 56 మంది గాయాలు, 15 మంది డిశ్చార్జ్ అయ్యారని కోర్టుకు తెలిపారు. భద్రతాపరంగా అన్ని పటిష్టమైన చర్యలు చేపట్టామని ఏజే కోర్టుకు వివరించారు.

ఇంతటి భారీ స్థాయి కార్యక్రమాలు జరుగుతుంటే ఎందుకు భద్రతాపరమైన చర్యలు తీసుకోలేదని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని కానీ ఊహించని విధంగా ఘటన జరిగిందని అడ్వొకేట్ జనరల్ తెలిపారు. తొక్కిసలాట జరిగిన సమయంలో అంబులెన్స్ లో ఉన్నాయా? అని సీజే ప్రశ్నించారు. స్టేడియం వెలుపలే అంబులెన్స్‌లు ఉన్నాయని.. అయితే లెక్కకు మించి గాయపడిన వారు ఉండటంతోనే కాస్త సమస్య వచ్చిందని ఏజే సమాధానమిచ్చారు. మెజిస్టేరియల్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని... 15 రోజుల్లోనే ఘటనపై నివేదికను కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. స్టేడియంలోని 21 గేట్లు- తెరిచారా? అని కోర్టు ప్రశ్నించింది. మొత్తం గేట్లు- తెరిచామని అసలు ఎందుకు తొక్కిసలాట జరిగిందో విచారిస్తున్నామని అడ్వొకేట్ జనరల్ పేర్కొన్నారు.... ఇప్పటికే నిర్వాహకులకు నోటీ-సులు జారీ చేశామని స్పష్టం చేశారు. ప్రతి విచారణను పూర్తిస్థాయిలో వీడియో రికార్డింగ్ చేసి కోర్టులో ప్రవేశపెడతామని చెప్పారు. ఈ సందర్భంగా కోర్టులోని న్యాయవాది అడ్వొకేట్ జనరల్‌కు నాలుగు సూటి ప్రశ్నలు వేశారు. జరిగిన ఘటనలోని వాస్తవాలను కప్పిపుచ్చాలని చూస్తున్నారని... నాలుగు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరారు. క్రికెటర్లకు సన్మానం చేయాలని నిర్ణయించింది ఎవరు? ఆర్సీబీ నా లేక కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నా... లేక రాష్ట్ర ప్రభుత్వామా...? రాష్ట్రం కోసం ఆడిన ఆటగాళ్లను సన్మానించడానికి రాష్ట్రానికి ఉన్న అర్హత ఏంటి? ఎందుకు అలా చేయాలని అనుకున్నారు? విధాన సౌధ, చిన్న స్వామి స్టేడియంలో రెండు చోట్ల కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అవసరమేంటి? రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భద్రతా పరమైన చర్యలు ఏంటి? ఈ ప్రశ్నలకు అడ్వకేట్ జనరల్ సమాధానాలు చెప్పాలని లాయర్ కోరారు. విచారణ అనంతరం వెల్లడిస్తామని సమాధానం చెప్పారు. ఈ ఘటనపై సమాచార హక్కు కార్యకర్త స్నేహమయి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై కబ్బన్ పార్క్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆర్సీబీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ ఎంటర్-టైన్‌మెంట్ నెట్‌వర్క్స్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ సహా తొక్కిసలాటతో సంబంధం ఉన్న పలువురిపై కేసు నమోదు చేసినట్లు- పోలీసులు వెల్లడించారు. నేరపూరిత నిర్లక్ష్యం కేసులో ఈ సంస్థలను నిందితులుగా పేర్కొని ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. మరోవైపు, ఈ కేసు దర్యాప్తును సీఐడీకి బదిలీ చేస్తున్నట్లు కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు కోర్టుకు ఇచ్చిన స్టేటస్ రిపోర్టులో ఈ విషయాన్ని ప్రభుత్వం పేర్కొంది. సీఐడీకి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఈ కేసును దర్యాప్తు చేస్తుందని తెలిపింది. తదుపరి దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు- చేయాలన్న ఆదేశాలతో పాటు ఎఫ్ఐఆర్ కాపీని సీఐడీకి అప్పగించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఈ విషాద ఘటనపై మెజిస్టీరియల్ విచారణ జరుపుతున్నట్లు- ప్రభుత్వం ప్రకటించింది. తొక్కిసలాటకు కారణాలేంటి? తలెత్తిన లోపాలు, జవాబుదారీతనం వంటి అంశాలను పరిశీలించేందుకు డిప్యూటీ- కమిషనర్, బెంగళూరు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ 15 రోజుల్లోగా విచారణ చేస్తారని ప్రభుత్వం తెలిపింది. స్టేడియం వద్ద 2.5లక్షల మంది ప్రజలు గుమిగూడారని, బెంగళూరు నగర పోలీసుల నుంచి 1380 మంది సిబ్బంది, 13 కేఎస్ఆర్‌పీ ప్లాటూన్ల ని మోహరించి విస్తృత ఏర్పాట్లు- చేసినట్లు- ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. కానీ, జనం భారీగా తరలిరావడంతో పలు గేట్ల వద్ద తొక్కిసలాట జరిగి 11మంది మృతిచెందగా.. 56మంది గాయపడ్డారని తెలిపింది.క్షతగాత్రుల్లో 50మంది అవుట్ పేషెంట్లుగా చికిత్స పొందగా, మరో ఆరుగురికి ఇంకా చికిత్స కొనసాగుతున్నట్లు- పేర్కొంది. స్టేడియం వద్ద పోలీస్ సిబ్బందితో పాటు- మూడు అగ్నిమాపక వాహనాలు, రెండు అంబులెన్స్‌లు, రెండు డి-శ్వాట్ యూనిట్లు-, ఒక నీటి ట్యాంకర్, కమాండ్ కంట్రోల్ వాహనం మోహరించినట్లు ప్రభుత్వం తెలిపింది. మృతుల కుటు-ంబాలకు రూ.10లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం క్షతగాత్రులకు వైద్య ఖర్చులన్నింటినీ భరించినట్లు తెలిపింది. అలాగే, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ సైతం మృతులకు రూ.5లక్షలు చొప్పున పరిహారం ఇస్తామని హామీ ఇచ్చింది.

## వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం

అమరావతి,జూన్5 : వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజధాని అమరావతి పరిధిలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతవరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మొన్నటి వరకు వనజీవి రామయ్యను చూశామని.. ఆయన లేకపోయినా ఇప్పుడు నల్లమల పరిరక్షణ కోసం అంకారావు కృషి చేస్తున్నారని అన్నారు. ఈరోజు ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. రాయలసీమ ప్రాంతంలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోందని.. దీని పర్యావసానంగా ఇతర ప్రాంతాల్లో కూడా గ్రీన్ కవర్ పెరుగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వానికి చెట్ల వల్ల ఉపయోగం తెలియదని.. వారికి చెట్లు నరకడం తప్ప చెట్లు పెట్టడం తెలియదని విమర్శించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో వెళితే కింద రోడ్డుపై చెట్లు నరికేవారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వస్తుంటే ఎక్కడైనా ఒక్క చెట్టు తాము నరుకుతున్నామా అని ప్రశ్నించారు. కొన్ని దేశాల్లో చెట్లు నరికితే శాశ్వతంగా జైల్లో పెడతారన్నారు. చెట్లు నరికితే మనిషిని చంపినట్టే అని కొన్ని దేశాల్లో చట్టాలు కూడా ఉన్నాయన్నారు. నాలుగు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 37 శాతం గ్రీన్ కవర్ రావాల్సి ఉందన్నారు. జీవితంలో 10 చెట్లు కంటే ఎక్కువ పెట్టి పెంచుతున్నవారు ఉన్నారని.. అసలు చెట్లు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది అని సీఎం చంద్రబాబు నిలదీశారు. అందుకే ఈ ఏడాది 5 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. రాష్ట్రంలో అడవులను 37 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. అటవీ విస్తీర్ణం పెంచడంలో దేశానికే ఏపీ ఆదర్శంగా నిలవాలన్నారు. గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికే పెద్ద సవాల్‌గా మారింది. దీంతో వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. పద్మశ్రీ వనజీవి రామయ్య నా వద్దకు ఎప్పుడు వచ్చినా.. మొక్క తీసుకుని వచ్చేవారు. ఆయన్ను అందరం స్మరించుకోవాల్సిన అవసరముంది. ఇవాళ 16 రకాల మొక్కలు నాటాం. మూడేళ్ల వరకు మనం మొక్కను కాపాడితే తర్వాత అదే పెరుగుతుంది. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం కూడా పర్యావరణ పరిరక్షణలో కీలకమైంది. స్వర్ణాంధ్ర అంటే కేవలం ఆదాయం పెంచడం మాత్రమే కాదు. ఆరోగ్యం, పర్యావరణాన్ని రక్షించుకోవడమూ అందులో భాగమే. నా మనసుకు బాగా దగ్గరగా ఉండే సబ్జెక్ట్ పర్యావరణ పరిరక్షణ అని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం మనుషులకే కాదు.. జంతువులకూ ప్రమాదంగా మారింది. మనం తినే తిండి, పండించే పంటలు ప్లాస్టిక్ మయం అవుతున్నాయి. కొందరు చికెన్ వ్యర్థాలను చేపల పెంపకంలో వాడుతున్నారు. చేపలకు చికెన్ వ్యర్థాలు వేస్తే... అనారోగ్య సమస్యలు వస్తాయి. స్వార్థంతో కాకుండా అందరం భావితరాల కోసం బతకాలి. రాయలసీమలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోంది. చెత్త నుంచి కూడా సంపద సృష్టించే మార్గాలు ఉన్నాయి. వరి వ్యర్థాల నుంచి కూడా బయో ఫ్యూయల్ తయారు చేసే అవకాశం ఉంది. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రయత్నాలను గతంలోనే ప్రారంభించాం. తెదేపా ప్రారంభించిన ప్రయత్నాలను గత వైకాపా ప్రభుత్వం మధ్యలోనే నిలిపివేసిందని చంద్రబాబు అన్నారు.రాఖీలు కట్టే చెల్లెమ్మలకు ఇకపై అన్న నక్షత్రం పేరుకు తగ్గట్టుగా విత్తనాలు ఇస్తామన్నారు. ఈ ఏడాదిలోనే ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చూడతామని తెలిపారు. నక్షత్రం చూసుకుని అన్నకు రాఖీ కడితే చెట్ల పెంపకానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఇంట్లో రూఫ్ టాప్ గార్డెన్ లేదా కిచెన్ గార్డెన్ ఏర్పాటు- చేసుకోవాలని సూచించారు. చేపలు, చికెన్, ఇళ్లలో నుంచి వచ్చే వేస్ట్‌తో రీసైక్లింగ్‌కు ఉపయోగిస్తామన్నారు. నల్లమల అడవుల్లో విలువైన మూలికలు ఉన్నాయన్నారు. ఎర్రచందనంతో పాటు- నల్లమల అడవులలో ఉన్న వనమూలికలనూ కాపాడుకోవాలని చెప్పుకొచ్చారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని.. వచ్చే మూడేళ్లలో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు వస్తున్నాయన్నారు. వచ్చే ఏడాది నాటికి పూర్తిగా ప్లాస్టిక్‌ను నిషేధిస్తామన్నారు. 175 నియోజక వర్గాల్లో నగర వనాలు ఏర్పాటు- చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఇదే రోజు కోటి మొక్కలు నాటాలని సంకల్పం పెట్టుకున్నాం అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.. అమరావతి రాజధాని ప్రాంతం అనంతవరంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం - వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభం అయింది. సభ ప్రాంగణంలో ఏర్పా-టైన స్టాళ్లను పరిశీలించారు సీఎం చంద్రబాబు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, కొంతమంది మంత్రులు అధికారులు కూడా స్టాళ్లు పరిశీలించారు.. స్టాల్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు చంద్రబాబు, పవన్ కల్యాణ్... పర్యావరణ దినోత్సవానికి గుర్తుగా మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ఇదే రోజు కోటి మొక్కలు నాటాలని సంకల్పం పెట్టుకున్నాం అన్నారు.. అడవుల్లో కార్చిచ్చు ఆపే ప్రయత్నాలు చేయాలన్న ఆయన.. అటవీ పరిరక్షణ సమితి ఉద్యమకారులు అంకారవు అడవుల పరిరక్షణకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు.. గతంలో ఇంటి అడ్రెస్ కావాలంటే అదిగో.. ఆ మర్రిచెట్టు పక్కవీధిలో అనేవారు.. ఇప్పుడు అసలు అలాంటి పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ తలమానికంగా ఉండాలని ఆకాక్షించారు.. ఇక, అందరికి మనస్ఫూర్తిగా పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

## ఫీజులు కట్టనందుకు ఇంత దాష్టీకమా!?

మొదటిపేజీ తరువాయి..

స్కూల్‌కు ఢిల్లీ హైకోర్టుగా గట్టిగా చివాట్లు పెట్టింది. స్కూళ్లు ఉన్నవి కేవలం ఫీజులు వసూలు చేయడానికే కాదని, విద్యాబుద్దులు కూడా నేర్పించాలని తెలిపింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వ్యవహరించిన తీరుపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫీజు వసూలు విషయంలో యాజమాన్యం విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై అసహనం వ్యక్తం చేసింది. డబ్బు కోసం బహిరంగంగా విద్యార్థులను అవమానించడం సరికాదని పేర్కొంది. ద్వారకాలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం 30మందికి పైగా విద్యార్థుల పట్ల దారుణంగా ప్రవర్తించింది. వారి తల్లిదండ్రులు సమయానికి ఫీజు చెల్లించడంలో విఫలమయ్యారనే కారణంతో బహిరంగంగా వారిని అవమానించింది. విద్యార్థులను స్కూల్ జాబితాలో నుంచి తొలగించింది. వారిని స్కూల్‌కి రాకుండా చేసింది. అందుకోసం సిబ్బందిని కూడా నియమించింది. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. పాఠశాల యజమాన్య చర్యపై అసహనం వ్యక్తం చేసింది. కేవలం డబ్బు కోసం విద్యార్థుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం సరికాదు. ఫీజు కోసం వారిని బలవంతం చేయడం, బెదిరించడం ఆమోదయోగ్యం కాదు. అలా చేయడం ద్వారా విద్యార్థిని మానసికంగా వేధించడమే అవుతుంది. పాఠశాలలు వాణిజ్య సంస్థల్లా ప్రవర్తించకూడదు. విద్యార్థులను లోనికి రానివ్వకుండా చేయడం విద్యా సంస్థల ప్రాథమిక ధర్మానికి విరుద్ధం అని వ్యాఖ్యానించింది. డబ్బు అర్జించడమే లక్ష్యంగా పాఠశాలలు నెలకొల్పలేదు. విద్యార్థులకు చదువుతో పాటు విలువలు కూడా నేర్పించడం దాని ప్రధాన విధి. పాఠశాలలకు ఫీజుల చెల్లింపునకు సంబంధించి కోర్టు జారీ చేసిన ఆదేశాలు తల్లిదండ్రులు తప్పక పాటించాల్సి ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది.

## నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

మొదటిపేజీ తరువాయి..

చంద్రఘోష్ కమిషన్ విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాజకీయ నాయకులకు కూడా నోటీసులు ఇచ్చింది. వీరిని విచారించేందుకు గురువారం కాళేశ్వరం కమిషన్ హైదరాబాద్ కు చేరుకుంది. విచారణలో భాగంగా శుక్రవారం బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ను ప్రశ్నించనుంది. తర్వాత ఈనెల 9న బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు.. 11న మాజి సిఎం కెసిఆర్ ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన నుంచి ప్రారంభోత్సవం వరకు జరిగిన అన్ని అంశాలపై ప్రశ్నల వర్షం కురుపించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతలోపాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ శుక్రవారం నుంచి రాజకీయ ప్రతినిధులను విచారించనున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై కమిషన్ ఇప్పటికే నీటిపారుదల శాఖ ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-(ఎన్‌డిఎస్ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటల రాజేందర్‌ను శుక్రవారం కమిషన్ ముందు హాజరుకానున్నారు. ఈనెల 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది. రాజకీయప్రతినిధుల విచారణలు తదుపరి కమిషన్ తుది నివేదికను ఈనెలాఖరులోగా ప్రభుత్వానికి అందజేస్తుంది.

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్

మొదటిపేజీ తరువాయి..

గుర్రైనట్టు గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకంగా ఉన్నట్టు సమాచారం. మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు భారాస నేతలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకుని గోపీనాథ్ ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం మాగంటి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు- సమాచారం. ఏఐజీ ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులిటెన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రి పాలయ్యారని తెలియటంతో మాజీ మంత్రి హరీష్ రావుతోపాటు- పలువురు బీఆర్ఎస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితిపై హరీష్ రావు స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. 'ఎమ్మెల్యే మాగంటి ఐసీయూలో ఉన్నారు. ఆయనకు చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

# నేర నిరూపణలో సిసి కెమెరాలు కీలకంగా పనిచేస్తాయి







**- ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం - బెల్లంపల్లి ఎసిపి రవికుమార్**

**బెల్లంపల్లి, జూన్ 05(ప్రజాజ్యోతి) :** కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా బెల్లంపల్లి పట్టణం లో గల కాల్ టెక్స్ ఏరియా లో సీసీ కెమెరాల ఉపయోగం అవసరం పై అవగాహనా కలిపించగా కాలనీ వాసులు, వ్యాపార సంస్థల యాజమాన్యం సహకారంతో 14 సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం రోజున బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, కాలనీ వాసులతో కలిసి కమ్యూనిటీ సిసి కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ..... సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి సహకరించిన ప్రజలకి అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న ప్రాంతాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని , సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపినారు. కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు.సీసీ కెమెరాలు రాత్రింబవళు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపినారు. మరియు పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని కాలనీలు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఆయన చెప్పారు.సీసీ కెమెరాల ఏర్పాటు కు కృషి చేసిన స్థానిక ప్రజాప్రతినిధులను, కాలనీ వాసులను ఎసిపి,సిఐ అఫ్జలుద్దిన్, స్థానిక ఎస్సైతో కలిసి సన్మానించి, మిగిలిన కాలనీ వాసులకు ఆదర్శంగా నిలిచినందుకు అభినందించారు. ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్జలుద్దిన్, ఎస్సై మహేందర్ పోలీస్ సిబ్బంది మరియు కాల్ టెక్స్ ఏరియా ప్రజలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్**





**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 05 ప్రజా జ్యోతి :** భూమి సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు జిల్లాలోని కౌటాల మండలం పార్ది గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును సందర్శించి రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం ద్వారా రైతులు తమ సమస్యలను సత్వరమే పరిష్కరించుకునే అవకాశం ఉందని అన్నారు రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలపై వివరంగా దరఖాస్తులు సమర్పించాలని రికార్డులను సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను త్వరగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను కేటగిరీల వారిగా రిజిస్టర్లు నమోదు చేసి వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలంలోని సాండ్ గాం గ్రామంలోని దుబ్బగూడ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొరుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయలు అదనపు బోనస్ అందిస్తుందని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు త్వరగా తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తేమ శాతం తక్కువ వచ్చిన దాన్ని వెంటనే తూకం వేయాలని ఎలాంటి జాప్యం చేయకూడదని అధికారులకు సూచించారు కార్యక్రమాలలో మండల తహసిల్దార్ ప్రమోద్ జిల్లా సహకార శాఖ అధికారి బిక్కు రెవెన్యూ అధికారులు కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**మొక్కలు నాటిన ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్, అధ్యాపకులు**







**బెల్లంపల్లి, జూన్ 05(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటినట్లు ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. మనిషి మనుగడకు పర్యావరణానికి మధ్యన విడదీయలేని అవినాభావ సంబంధం ఉందని పేర్కొన్నారు. మనిషి మనుగడ సాఫీగా సాగాలంటే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. భూమి, గాలి, నీరు కాలుష్యం కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

**పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాలి :** ముఖ్యంగా పర్యావరణ సమతుల్యతను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పచ్చదనం, పరిశుభ్రత అన్నివేళలా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగానే ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకుల సమన్వయంతో గురువారం మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.


## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



**కాగజ్ నగర్ రూరల్: (ప్రజా జ్యోతి) జూన్ 5 :** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ లోని అటవీశాఖ డివిజనల్ కార్యాలయంలో నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గ శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు మరియు కొమురం భీం జిల్లా అటవీ శాఖ అధికారి (డి.ఎఫ్.ఓ) మరియు కాగజ్ నగర్ ఎఫ్.డి.ఓ మరియు కాగజ్ నగర్ డివిజన్ సిబ్బంది అందరూ కలిసి చెట్లను నాటి పర్యావరణ దినోత్సవ వేడుకలను జరిపారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ముఖ్యంగా ఒకే సారి వాడి పడేసేటువంటి వస్తువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి అన్నారు.

అలాగే ప్రతి ఒక్క పౌరుడు పర్యావరణాన్ని కాపాడే దిశగా ముందుకు నడుస్తూ వారి వారి ఇంటి ఆవరణలో మరియు గ్రామ పరిసరాల్లో చెట్లను నాటుతూ చెట్లను పెంపొందించేలా ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని కోరారు.

## రంగరామన్నను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**బెల్లంపల్లి, జూన్ 05(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి ప్రముఖ వ్యాపారవేత్త రంగ రామన్న తల్లి రంగ వరలక్ష్మి ఇటీవల అనారోగ్యం తొ మృతిచేందారు, గురువారం దినకర్మ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమరి సూరిబాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం గారు, మాజీ బుగ్గ దేవాలయ ఛైర్మెన్ జైన శ్రీనివాస్, వాకర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రత్నం రాజం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరి భాగస్వామ్యంతో వన మహోత్సవంలో మొక్కలు పంపిణీ

**మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్**





**బెల్లంపల్లి, జూన్ 05(ప్రజాజ్యోతి) :** వనమహోత్సవంలో భాగంగా బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులోని బెల్లంపల్లి బస్తీ పార్క్‌లో నిర్వహించిన మొక్కల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల మన మనసు కార్యక్రమంలో భాగంగా 19 వార్డులోని పార్కులో మొక్కలు నాటామని దీనికి పట్టణ ప్రజలందరూ సహకరించి ప్రతి వార్డులో మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది మెప్మా అధికారులు టీఎంసీ దుర్గయ్య సిఈఓ కిషోర్ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిసిపి



**లక్షెట్టిపేట జూన్ 5(ప్రజా జ్యోతి):** పోలీస్ స్టేషన్ ను మంచిర్యాల డిసిపి భాస్కర్ ఆకస్మికంగా పరిశీలించారు. స్టేషన్‌లో పలు రికార్డులతో పాటు పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈసందర్భంగా డిసిపి మాట్లాడుతూ పిటిషన్లను పెండింగ్‌లో పెట్టకూడదని, పని నిమిత్తం స్టేషన్ కు వచ్చిన సదర్శకులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. డిసిపి వెంట సిఐ రమణమూర్తి, ఎస్ఐ జి. సురేష్ ఉన్నారు.

## బడిబాటను విజయవంతం చేయాలి



**దండేపల్లి, ప్రజాజ్యోతి :** బడిబాటను విజయవంతం చేయాలని మండల విద్యాధికారి డి చిన్నయ్య సూచించారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం జరిగిన ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ 6 నుంచి 19 వరకు షెడ్యూల్ ప్రకారం బడిబాట కొనసాగించి బడి ఈడు గల పిల్లలందరినీ బడిలో చేర్పించాలని ఇందుకోసం స్థానిక ప్రజా ప్రతినిధులు యువజన సంఘాలు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పోషకులు అందరి సహకారంతో పిల్లలందరూ ప్రభుత్వ బడిలో చేరే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్ ఐకెపి ఎపిఎం బ్రహ్మయ్య,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అనిత అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపు ముగింపు

**- ఆకెనపల్లి మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహణ**







**బెల్లంపల్లి, జూన్ 05(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం వేసవి సెలవులలో నిర్వహించి నటువంటి సమ్మర్ క్యాంపు ప్రోగ్రాం లో భాగంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు చదివే విద్యార్థులకు వేసవి సెలవులలో చదువుని మర్చిపోకుండా పునఃశ్చరణ చేస్తూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చక్కని ఆటపాటలతో బొమ్మలు డ్రాయింగ్ వేయించడంలో వారి నైపుణ్యాన్ని గుర్తించడం నైతిక విలువలతో కూడిన కథలను చెప్పడంతో పాటు విలువలతో కూడిన విద్యను అందించడంలో మరియు టీచర్ వృత్తి పట్ల ఉన్న గౌరవంతో సేవ భావంతో వివి గా నెల రోజులపాటు సమ్మర్ క్యాంపు లో విద్యార్థులకు బోధించుటకు ముందుకు వచ్చినటువంటి ఏల్పుల స్రవంతి, బండారి భారతి, వారి ఇరువురుని జేరిపోతుల రాజేశ్వరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడారు ఇలాంటి సేవా దృక్పథంతో ఇకముందు పాఠశాలలో ఏ కార్యక్రమాలు చేపట్టిన ముందుకు వచ్చి వారి విలువైన సమయాన్ని కేటాయించాలని సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి జేరిపోతుల, అమ్మ ఆదర్శ పాఠశాల వివో తోకల వనిత,విద్యార్థుల తల్లిదండ్రులు వేముల రాజేశం స్వరూప, ఎగ్గె రవీనా, సిద్ధం సత్యమ్మ, కుంటం బానమ్మ, మరియు విద్యార్థులు, పాల్గొన్నారు.

## ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత

**- మాదారం సబ్ ఇన్స్పెక్టర్ సౌజన్య**



**బెల్లంపల్లి, జూన్ 05(ప్రజాజ్యోతి) :** రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిశోర్ జా (ఐపిఎస్) ఆదేశాలతో మంచిర్యాల డిసిపి భాస్కర్ పర్యవేక్ష ణలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆధ్వర్యంలో మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని నీలాయిపల్లి గ్రామంలో గురువారం రోజున అక్కడి గ్రామ ప్రజలకి పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగా హన కార్యక్రమాన్నీ నిర్వహించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై సౌజన్య మాట్లాడుతూ.... ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని, మీ గ్రామంలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపా లకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకి దూరంగా ఉండాలన్నారు.మీ గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్‌లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ పోలీసు వారి సూచనలు పాటించాలని, చట్టవ్యతి రేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

వాహనాలు నడిపేట ప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని, ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన లేదా రవాణా చేసిన మాకు సమాచారము ఇవ్వాలని, అట్టివారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణిలో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని వినతి



**బెల్లంపల్లి, జూన్ 05(ప్రజాజ్యోతి) :** సింగరేణిలో వైద్య సౌకర్యాలు మరింతగా మెరుగుపరచాలని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ మధు కుమార్ కు వారు వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, సెంట్రల్ కమిటీ సభ్యుడు అనుముల సత్యనారాయణ, ఏరియా ఆసుపత్రి అసిస్టెంట్ కార్యదర్శి రవుఫూ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచితంగా వృత్తి నైపుణ్య శిక్షణ



**బెల్లంపల్లి, జూన్ 05(ప్రజాజ్యోతి) :** సింగరేణి పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉచితంగా వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్ రెడ్డి గురువారం తెలిపారు. ఎస్ ఎస్ సి పాసైన, 18 నుంచి 25 ఏళ్ల వయస్సున్నవారు అరులని అన్నారు. శిక్షణతో పాటు ఉచిత భోజనం, స్టడీ మెటీరియల్, జాబ్ ప్లేస్మెంట్ ఇస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల యువత ఈనెల 20లోపు దరఖాస్తులు అందజేయాలని అన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ





**ప్రజాజ్యోతి 05 (గద్వాలడివిజన్)** పర్యావరణాన్నికాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందుకే విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలిం చాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ అన్నారు.గురువారం ప్రపంచ పర్యావరణదినోత్సవాన్నిపురస్కరించుకొని జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు ఆధ్వర్యంలో విద్యార్థులుతో కలిసి కృష్ణవేణి చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దామనే నినాదంతో ప్రపంచ పర్యావరణదినోత్సవం %-% 2025ను నిర్వహించడం జరుగుతోందన్నారు. భూమి నీరు వాయువులసంరక్షణతోపాటు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చునని తెలిపారు.ఒకేసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిర్మూలించడం అత్యవసరమని ప్రజలు దీనిపై అవగాహన కలిగి చర్యలుతీసుకోవాలన్నారు.పాలిథిన్ వ్యర్థాలు భూమిలో కలవకుండా జాగ్రత్త పడితేభావితరాలకు మేలు చేసినట్లు అవుతుందన్నారు. ఎక్కువమొక్కలను నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైఉ ందన్నారు. ప్రకృతిని ప్రేమిస్తూ పర్యావరణాన్ని రక్షించడం వలన ప్రకృతి మన భవిష్యత్తరాలకు మేలు చేస్తుందన్నారు .ప్రతి ఇంటి ముందు మొక్కలను నాటడంతోవాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని చెట్లను కాపాడుకునేందుకు ప్రజలందరూసహక రించాలని పిలుపునిచ్చారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకుఅందరూ కంకణబద్ధులై ఉంటామని ప్లాస్టిక్ నిర్మూలన మొక్కలను నాటి సంరక్షిస్తామనిప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావుతో పాటు సహాయక పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ విద్యులత ఎస్క్యూటివ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు ఎఫ్.ఆర్.ఓ పర్వేజ్ అహ్మద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి

**గద్వాల డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 05:** 2025-26 విద్యా సంవత్సరంనకు గాను బెస్ట్ అవైలబుల్ పాఠశాల యందు గిరిజన(లంబాడీ,ఎరుకల మొదలగు) విద్యార్థిని విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పవన్ ఒక ప్రకటనలోతెలిపారు.గద్వాల జిల్లాకు మొత్తం 5 సీట్లకు గాను 3, 5 మరియు 8వ తరగతి విద్యార్థులు దరఖాస్తుచేసుకోవాలన్నారు. విద్యార్థులు కుల ఆదాయము రెసిడెన్స్ ధ్రువ పత్రాలు పుట్టిన తేదీ సర్టిఫికెట్ పాఠశాలబోనఫైడ్ , ఆధార్ 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు మరియువిద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి 2లక్షలుమించకుండా ఉండాలన్నారు. దరఖాస్తులు ఈనెల 9 తేదీ నుండి వనపర్తి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో లభించును. పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల 17 తేదీ వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారికార్యాలయం వనపర్తి జిల్లా నందు పత్రాలపై గెజిటెడ్ అధికారిచే అట్టెస్ట్ చేసి సమర్పించవలెనని ఈ ప్రకటన ద్వారా తెలిపారు.

### శ్రీ సోమేశ్వర స్వామి, శ్రీచౌడేశ్వరి దేవి

## విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవములో పాల్గొన్న ఎమ్మెల్యే





**గద్వాల డివిజన్(ప్రజాజ్యోతి)జూన్ 05:** గద్వాల నియోజకవర్గం పరిదిలోని గద్వాల మండలం లత్తిపురం గ్రామంలొ బండల శ్రీ సోమేశ్వర స్వామి, శ్రీ చౌడేశ్వరి దేవిల దేవాలయప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవము గురువారం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాలఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠమహోత్సవము ధ్వజస్తంభం నకుఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించిస్వామి వారిని దర్శించుకున్నారు .ముఖ్య అతిథిగాహాజరైన ఎమ్మెల్యేను గ్రామస్తులు నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బడి గుడి తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి భావం పెరిగి భక్తీ శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి నెలకొల్ప బడుతుందని గ్రామంలో అందరూ కలిసి మెలిసిఉండాలనిదేవాలయ అభివృద్ధి కోసంగ్రామప్రజలు ఏ విధంగా పాటుపడుతున్నరో అదేవిధంగా గ్రామ అభివృద్ధికి కూడా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఐక్యతతో కృషి చేయాలన్నారు. ఆ దైవ అనుగ్రహంతో గ్రామం అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ మాజీ జడ్పీ వైస్ చైర్పర్సన్ సరోజమ్మ రమేష్ నాయుడు మాజీ జెడ్పీటీసిరాజశేఖర్ నాయకులు సత్య రెడ్డి రాధాకృష్ణారెడ్డి చంద్రశేఖర్ రాజా రెడ్డి నాయకులు కార్యకర్తలుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలి

### - జిల్లా కలెక్టర్ బియం సంతోష్



**గద్వాల డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 05:** ధరూర్ మండల పరిధిలోని అల్వాల్ పాడు గ్రామంలో రేషన్ షాప్‌ను గురువారం జోగులంబా గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.షాపులో స్టాక్ నమోదుకు సంబంధించి రిజిస్టర్ ఈ-పాస్ యంత్రంవినియోగం బయోమెట్రిక్ విధానం లబ్ధిదారుల సంఖ్య బియ్యం నిల్వ బియ్యం తూకం సరిగ్గా ఉందా లేదా బియ్యం పంపిణీ సమయంలో లబ్ధిదారులకుఎలా అందిస్తున్నారని వివరాలను సమగ్రంగా పరిశీలించారు.బియ్యం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ రేషన్ షాపుల ద్వారానిరుపేదలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని డీలర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పకుండా లబ్ధిదార్లకు బియ్యాన్ని పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ షాపుల ద్వారా ఆహార భద్రత కార్డు కలిగిన వారికి జూన్ జూలై ఆగస్టు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో 591 రేషన్ కార్డుల్లో 150 కార్డులకు మూడు నెలల రేషన్ పంపిణీ చేసామని డీలర్ కలెక్టర్ కు వివరించారు.ప్రతి లబ్ధిదారుడికి బియ్యం పొందిన తర్వాత ప్రింటెడ్ రసీదుతప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణిచేయాలన్నారు. సరుకు పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్ డీలర్ శశికళ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, జూన్ 05 (ప్రజా జ్యోతి):** భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రజలను సూచించారు. రెవెన్యూ సదస్సులలో భాగంగా గురువారం పెబ్బేరు మండలంలోని రంగాపూర్, శ్రీరంగాపూర్ మండలంలోని నాగసాని పల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చారని, ఉదయం నుండి సాయంత్రం వరకు ఒకే గ్రామంలో ఉంటారని పేర్కొన్నారు. కాబట్టి ప్రజలు తమ భూ సమస్యలు ఏమున్నా నిర్ణీత ప్రొఫార్మలో పూరించి అధికారులకు ఇవ్వాలని సూచించారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. సాదా బైనామ పై వివరిస్తూ 2020 సంవత్సరంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని ఇప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, మిగిలిన సాదా బైనామా దరఖాస్తుల విషయంలో కోర్టు నుండి సూచనలు వచ్చాక పరిశీలించడం జరుగుతుందన్నారు. పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్ వంటి సమస్యలు నోటీసులు జారి చేసి పంచనామ అనంతరం పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యలపై దరఖాస్తు నింపడానికి ఇబ్బంది ఉన్న వారికి సహాయం చేసేందుకు జూనియర్ అసిస్టెంట్ లను పెట్టడం జరిగిందని, వారి సహకారం పొందాలని సూచించారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు చేసుకొని భూ తగాదాలు, సమస్యలు పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలను సూచించారు. షెడ్యూలు ప్రకారం గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చౌక ధర దుకాణాల్లో రికార్డులు సరిగ్గా నిర్వహించాలిప్రతి చౌక ధర దుకాణంలో బియ్యం నిల్వలు, లబ్ధిదారులకు ఇచ్చిన బియ్యం తదితర రికార్డులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. గురువారం శ్రీరంగాపూర్ మండలంలోని నాగసాని పల్లి గ్రామంలోని చౌక ధర దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించిన కలెక్టర్ నిర్వహణ సరిగ్గా చేయాలని, రోజువారీగా రికార్డులు నవీకరణ చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ స్వంత ఇంటి కల సాకారం చేసుకోవాలిమొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో పూర్తి చేసుకొని లబ్ధిదారులు తమ స్వంత ఇంటి కల నెరవేర్చుకోవాలని సూచించారు. నాగసాని పల్లి గ్రామంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ సందర్శించారు. గోవిందమ్మ భర్త పేరు కుర్మయ్య ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ సందర్శించారు. ఇప్పటి వరకు లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, త్వరలోనే మిగిలిన డబ్బులు జమ చేయడం జరుగుతుందని భరోసా కల్పించారు. త్వరగా పూర్తి చేసుకొని స్వంత ఇంటి కల సాకారం చేసుకోవాలని సూచించారు.తేమ వచ్చిన వెంటనే వరి తూకం చేసి మిల్లుకు తలించాలి. వరి కొనుగోలు కేంద్రాల్లో తాలు, తేమ చూసుకొని నిబంధనలకు అనుగుణంగా ఉంటే వెంటనే తూకం చేసి మిల్లులకు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. గురువారం పెబ్బేరు మండలంలోని పాతపల్లి గ్రామ ఐ.కే.పి సెంటరును కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో ఇంకా ఎంత వడ్లు ఉన్నాయి, వాటి తేమ శాతం ఎంత ఉందనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. వడ్లు కొనుగోలు చివరి దశకు చేరుకుందని, తేమ వచ్చిన వడ్లను తూకం చేసి లారీల్లో నింపుతున్నట్లు నిర్వాహకులు చెప్పారు. తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, ఆర్డీఓ సుబ్రమణ్యం, శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజు, పెబ్బేరు తహసిల్దార్ పి. మురళి, ఆర్.ఐ ఇతర సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల జూన్05(ప్రజాజ్యోతి ప్రతినిధి):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి చేపట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.గురువారం ధరూర్ మండలం అల్వలాపాడు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు.రైతులతో ముఖాముఖి మాట్లాడి,వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ,రైతుల సందేహాలను నివృత్తి చేశారు.భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు.భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు,నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు,సర్వే నెంబర్ మిస్సింగ్,పట్టా పాస్ బుక్కులు లేకపోవడం,ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు,హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి,నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆగస్టు14వ,తేదీ లోపు భుభారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు.నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వ పరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని అన్నారు.దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన,విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ,హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు,సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు.అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేంద్రర్,రెవిన్యూ సిబ్బంది,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: జిల్లా ఎస్పీ రావుల గిరిధర్







**వనపర్తి ప్రతినిధి, జూన్ 05 (ప్రజా జ్యోతి):** మన చుట్టూ ఉండే పర్యావరణాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆటవీ శాఖ ఆధ్వర్యంలో ఎకో పార్క్ దగ్గర ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి అదనపు కలెక్టర్ యాదయ్య ముఖ్య అతిథిలుగా పాల్గొని కలిసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వనపర్తి పట్టణంలోని ఏకో పార్క్ పరిసర ప్రాంతాలను శ్రమదానం శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధునాతన విజ్ఞానం విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో మనిషి తన ముగడకు కావలసిన చాలా వాటిని యంత్రాల సహాయం ద్వారా అందిపుచ్చుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో కర్మాగారాలు ఫ్యాక్టరీలు వాహనాల వల్ల కొంత కాలుష్యం ఏర్పడటం సహజం కానీ వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ మార్గాలు ఎన్నో ఉన్నాయి. అందులో ప్రధానంగా మొక్కలు నాటడం పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవడం శాస్త్రవేత్తల సూచనలు పాటించడం మన కనీస బాధ్యతగా గుర్తుంచుకోవాలని వివరించారు. వని అంటే నీరు అని నీరు సమృద్ధిగా ఉండటం వల్ల వనపర్తికి ఆ పేరు వచ్చి ఉ ంటుందని తెలిపారు. అదే విధంగా జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఇంటి పరిసర ప్రాంతాలలో కనీసం మూడు మొక్కలనైనా నాటి పెంచి పెద్ద చేయాలని సూచించారు. ప్రభుత్వ సేవకులపై ఎల్లప్పుడూ ఆధార పడకుండా తమ వీధులను తాము శు భ్ర పరుచుకునే శ్రమదానం నెలలో ఒక్కసారైనా చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అటవీ శాఖ అధికారి నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ మన జిల్లా సస్యశ్యామలంగా ఉండాలంటే ప్రధానంగా నీటి వనరులకోసం భూగర్భ జలాలను పెంచుకోవాలని అన్నారు. అందుకు చెట్లను పెంచడమే అసలైన మార్గమని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడుగుంటలు ఉండాలని అన్నారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు సామాజిక కార్యకర్తలు పర్యావరణ అవగాహన ర్యాలీ ఏకో పార్క్ నుండి మర్రికుంట వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు కలెక్టర్ యాదయ్య, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ అధికారి నిఖిల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, వనపర్తి సీఐ కృష్ణయ్య రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు, స్నేక్ సొసైటీ సభ్యులు, అటవీ శాఖ అధికారులు,సిబ్బంది, పోలీస్ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### గుండుమాల్ రైతు వేదికలో భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**గుండుమాల్ ప్రతినిధి,జూన్ 05 (ప్రజా జ్యోతి):** భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ,రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేయగా గుండుమాల్ గ్రామానికి చెందిన రైతు వడ్ల. రంగప్ప%వడ్ల.కాళ్లప్ప అనే రైతు తన యొక్క భూ సమస్యలు తహసీల్దార్ గారికి వివరించగా,రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి సెక్షన్ 7 ప్రకారం వారసత్వం లో రికార్డు లో ఉన్న భూమిని గత ప్రభుత్వం లో నష్టం జరిగింది కావున మా కాంగ్రెస్ ప్రభుత్వం లో నాకు మేలు జరుగుతుంది.అని ఆవేదన తో 549,లో 1:00,549 అ/1 లో 0.28 భూమి రికార్డు కన్నా వారికి భూమి ఎక్కువ ఉన్నది 549 అ/2 లో 1:07 భూమి డిఎస్ పెండింగ్ ఉన్నది.కావున నా పేరు మీద సర్వే నెంబర్ 549ఈ 7 లో 1:27 ఎకరాలు,545 ఉ లో 1:20 ఎకరాలు ఉంది మరియు సర్వే నంబర్ 707 రూ లో 0.10 గుంటల భూమి ఉన్నది ఇట్టి సర్వే నంబర్ లో వాస్తవానికి నాకు వారసత్వం ప్రకారం రికార్డ్ పరిశీలించి తమకు న్యాయం ఆర్డీఓ ద్వారా గుండుమాల్ తహసీల్దార్ భాస్కర్ స్వామి పట్టా పాసు బుక్కు మంజూరు చేస్తారు అని చెప్పారు.



### ప్రవేట్ ఆల్బమ్ సాంగ్ విడుదల చేసిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, జూన్ 05 (ప్రజా జ్యోతి):** వనపర్తి మండలం



చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన మణిగిళ్ళ మహేష్ నూతనంగా తయారు చేసిన ప్రాణంగా ప్రేమిస్తే ఆల్బమ్ సాంగ్ ను గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. మనిగిళ్ల ప్రొడక్షన్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా ఎన్నో ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్స్ ని తయారు చేస్తున్నానని మీలాంటి వారి సహాయ సహకారాలు ఉండని యువకులు ఎమ్మెల్యేని కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే నిరుద్యోగం పేరుతో భవిష్యత్తును అందకారంలోకి నెట్టుకోకుండా యువతరం ఉద్యోగ అన్వేషణతో పాటు ఇలాంటి ఉపాధి అవకాశాలపై దృష్టి సారిస్తే భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. చక్కటి సాంగ్ తయారుచేసిన యువకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పీటిసి వెంకటయ్య యాదవ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లోనే అతిపెద్ద శివాజీ విగ్రహం ఆవిష్కరణ





**ఆత్మకూరు, జూన్ 05 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ లోనే అతిపెద్ద శివాజీ విగ్రహాన్ని ఆత్మకూరు మండలం లింగమడుగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేశారు. గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆరె సంక్షేమ సంఘం కమిటీ సభ్యులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహ దాత దూకిరే హంసరావును ఎమ్మెల్యే అభినందించారు.

ఈ సందర్భంగా ఆరే సంక్షేమ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. అంతకుముందు డీజే, కోలాటాలతో ర్యాలీని నిర్వహించారు. శివాజీ

### దాతలను అభినందించిన ఎమ్మెల్యే

మహారాజ్ తన పాలనలో హిందూ స్వరాజ్యాన్ని స్థాపించి, మరాఠా ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఒక ఆదర్శవంతమైన పాలకుడిగా, అసమానమైన వ్యూహకర్తగా చిరస్మరణీయుడు అని తెలిపారు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో గొప్ప రాజులలో ఒకరు అని, ఆయన కేవలం యుద్ధ తంత్రాలలోనే కాకుండా, పరిపాలనా విధానంలో కూడా గొప్ప సంస్కర్త అన్నారు. శివాజీ ప్రజల పాలకుడిగా వ్యవహరించాడు. పరకాల నియోజకవర్గం లో ఆరే సంక్షేమ భవనానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాడు. వ్యక్తిగత విలాసాలకు దూరంగా ఉంటూ, ప్రజల శ్రేయస్సు కోసమే కృషి చేశారని, సరళమైన, సమర్థవంతమైన పాలన కొనసాగించాడని అన్నారు. శివాజీ గొప్ప తనాన్ని భావి తరాలకు తెలిపేందుకు ఇలాంటి కార్యక్రమం ఎంతగానో ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెట్టుపల్లి శివాజీ, నాగుర్ల వెంకన్న, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆరె కుల సంఘం నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడ పిల్ల వివాహానికి 20వేల ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ రెడ్డి




**రాయపర్తి, జూన్ 5,ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం మండలంలోని పలు గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి బహుమతులను అందించినా శ్రీనివాస్ రెడ్డి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాసోజు యాకమచారీ కుమారుడు సందీప్ శర్మ - సుజిత ల వివాహం కిష్టపురం క్రాస్ రోడ్డు వీఆర్ గార్డెన్స్ లో జరుగగా ఈ వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం తిరుమలయ పెల్లి గ్రామానికి చెందిన చొప్పరి గట్టు మలు కూతురు నందిని అజయ్ కుమార్ ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి బహుమతులను అందజేశారు. మైలారం గ్రామంలోని చక్ర తండాలో మాజీ వార్డ్ మెంబర్ గుగులోత్ శ్రీనివాస్ కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం రాయపర్తి మండల కేంద్రంలోని కెసిఆర్ కాలనీలో నివాసముంటున్న తన బాల్యమిత్రుడు క్లాస్మేట్ కోట బిక్షపతి కూతురు వివాహానికి హాజరై నిరుపేద అయిన బిక్షపతి కూతురుకు 20వేల రూపాయలు పెళ్లి ఖర్చుల నిమిత్తం అందజేశార రాయపర్తి బీఆర్ఎస్ మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఆశ్రఫ్ పాషా, తాజా మాజీ సర్పంచ్ గూబ ఎల్లయ్య, పార్టీ నాయకులు పొన్నం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**భూవివాదాల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి - తాసిల్దార్ శ్రీనివాస్**



**రాయపర్తి, జూన్ 5, ప్రజాజ్యోతి :** మండలంలోని రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తు చేసి భూ వివాదాలను పరిష్కరించుకోవాలని మండల తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. గురువారం రాయపర్తి మండలంలోని కేశవాపురం, కొలను పెల్లి గ్రామాలలో తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ల ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సులను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల ప్రజలు తాము ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను అందించి అధికారులకు సహకరించి భూ సమస్యల పరిష్కారం అయ్యేలా చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిటి శ్రీనివాస్ రెడ్డి ఆర్ఐ చంద్రమోహన్ ఎఆర్ఐ సంధ్యారాణి సర్వేయర్ వీరస్వామి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకోవాలి

**డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ స్థానిక పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగను సంతోషంగా జరుపు కోవాలనీ పండుగ సందర్భంగా ఎలాంటి హింసకు తావు లేకుండా, శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలి అన్నారు. ఈ సమావేశంలో ఎస్సై కే. పవన్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ బాటిల్స్‌తో తయారు చేసిన పులా కుండీలు, చెత్త బుట్టలు



**పర్వతగిరి, జూన్ 05 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అన్నారం షరీఫ్ గ్రామంలో మండల ఎంపీఓ, అన్నారం గ్రామ ప్రత్యేక అధికారి శేషంజన్ స్వామి గ్రామ ప్రజలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని,అనతరం ప్లాస్టిక్ బాటెల్స్ తో ఏర్పాటు చేసిన పులకుండి లో మొక్కను నాటరు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ సిబ్బంది ప్లాస్టిక్ బాటిల్స్ తో తయారు చేసిన చెత్త బుట్టను చూసి ప్రత్యేక అధికారి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎస్ఐ కొంక అశోక్ ఆర్థిక చేయూత



**చిట్యాల( ప్రజాజ్యోతి) జూన్ 6 :** మండల కేంద్రానికి చెందిన పిట్టల రాజేందర్ (41) ఇటీవలే గుండెపోటుతో మరణించాడు. కాగా కలసి చదువుకున్న పదవ తరగతి మిత్రుడు దామెర ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కొంక అశోక్ మండలంలోని గుంటూరు పల్లివాసి గురువారం మృతిని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పిస్తూ ఆర్థిక సహాయంగా 50 వేల రూపాయలు అందించారు. వారి వెంట తోటి మిత్రులు పోతుగంటి శ్రీధర్, జెట్టి కుమార్,ఉప్పుల కిరణ్, చిలుముల రాజేందర్ లు వున్నారు.

## మొక్కలు నాటిన మండల ప్రత్యేక అధికారి,డిసిఓ ఎం.నీరా




**పర్వతగిరి, జూన్ 05 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా పర్వతగిరి మండలంలోని మండల ప్రత్యేక అధికారి,డిసిఓ వరంగల్ ఎం.నీరజ, ఎంపిడిఓ శంకర్ నాయక్,హౌసింగ్ ఏఈ ఉదయశ్రీ జమాల్ పురం గ్రామంలో సాయిబాబా గుడి ఆవరణలో మొక్కలు నాటి ప్లాస్టిక్ నిషేధం గురించి ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరణం,మెడికల్ షాప్, పండ్ల దుకాణం నిర్వాహకులకు ప్లాస్టిక్ కవర్లు వాడకూడదు అని కస్టమర్లు ఎవరికీ వారే క్యారీ బ్యాగ్‌లు తెచ్చుకోవాలనీ, చికెన్,మటన్ షాప్‌కి వెళ్లేవారు స్టీల్ బాక్స్ తిసుకెళ్లాలి అని సూచించారు. ప్లాస్టిక్ వాడడం వల్ల ఆరోగ్యానికి హానికరం క్యాన్సర్ కు కారకం అని ప్లాస్టిక్ భూమిలో పడేస్తే 100 సంవత్సరాల వరకు అది భూమిలోనే ఉంటుంది దాని వలన చెట్లు పెరగక వాతావరనణంలో మార్పులు వస్తాయని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం జమలాపురం గ్రామములో పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులు పరిశీలించారు. లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణం పనులు చేయలని మొత్తమ్ 4 దశల్లో డబ్బులు చెల్లిస్తారు అని బేస్‌మెంట్ లెవల్ పూర్తి అయినవారికి మొదటివిడతగా 1 లక్ష రూపాయలు మంజూరు అవుతాయీ అని తదుపరి లెంటల్ లెవల్ పుర్తయేనవారికి తదుపరి రెండవ దశల్లో 1 లక్ష రూపాయలు మంజూరు అవుతాయని తదుపరి స్లాబ్ లెవెల్ లో ముడవ దశలలో 2 లక్షల రూపాయలు మంజూరు అవుతాయని తదుపరి నిర్మాణం పూర్తయి పెయింటింగ్ పని అంతా అయ్యక 4వ దశలలో 1 లక్ష రూపాయలు మంజూరు అవుతాయని లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోమారం, జమలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శులు,జమాల్‌పురం ఇందిరమ్మ కమిటీ సభ్యులు ,ఎఫ్ ఏ లు, మహిళా సంఘం సభ్యులు,ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ అధికారులు చెట్లను నరికేస్తున్నా వైనం పర్వతగిరి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ప్రభుత్వాలు నాటిన మొక్కలను ఈజీఎస్, గ్రామపంచాయతీ సిబ్బంది నీళ్లు పోసి కాపాడి పెంచి పెద్ద చేస్తున్నారు. విద్యుత్ అధికారులు పెరిగిన చెట్లను విచక్షణ రహితంగా జెసిబిల ద్వారా పీకి వేయడం, కత్ర కోత మిషన్లను తీసుకొచ్చి మొదటికే కోపీయడం చేస్తున్నారని, ఇలాంటి వారిపై అధికారులు, అటవీ శాఖ అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**- పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం పై ఎస్‌హెచ్‌జీలకు శిక్షణ**




**వరంగల్ సిటీ, జూన్5 (ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా బృందాలకు (ఎస్ హెచ్ జీ) మొక్కలు నాటడంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. ఎస్‌హెచ్‌జీ బృందాలు ఇట్టి శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వోలు రమేష్, లక్ష్మారెడ్డి, హార్టికల్చర్ అసిస్టెంట్ అనూహ, సిఓలు శ్రీలత, సుజాత, మెప్మా ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జేఏసీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ..

**- యువత మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దు.. - విలువైన జీవితాలను పాడు చేసుకోవద్దు..**

**- ప్రజలకు అవగాహన కల్పించిన కవ్వ లక్ష్మారెడ్డి...**




**ఎల్కతుర్తి జూన్ 5 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కేశవాపూర్ గ్రామంలో గురువారం రోజున జేఏసీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ నిర్వహించడం జరిగింది. మహిళ సంఘాల సహకారంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ మత్తు పదార్థాలను వాడవద్దని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి విలువైన జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ ఫోన్ లో బెట్టింగ్ ఆఫ్ ద్వారా డబ్బులు వృధా చేసుకుంటున్నారని అన్నారు. ఫోన్ లో లోన్ తీసుకొని తిరిగి తీర్చలేక పణాలు తీసుకుంటున్నారని అన్నారు. యువత పూలే చూపిన మార్గంలో నడవాలని జ్ఞానం వైపు అడుగులు వేసి మార్గదర్శులుగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ దేగల సారయ్య, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెప్యాల ప్రకాష్, అంబేద్కర్ సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి, తాళ్లపల్లి ప్రభాకర్, జగదీష్, టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, ఈరా రమేష్, భీమ్ రాజ్, మేకల శంకర్, ఇనుగల సుధాకర్, సొల్లేటి మంజుల, పోలు హైమ, ఆరేపల్లి దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి సర్వం కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం



**వరంగల్ తూర్పు జూన్ 05 ప్రజాజ్యోతి :** మెరుగు అశోక్, గడ్డం రవి వరంగల్ తూర్పు నియోజకవర్గం 34 వ డివిజన్ సాయి దర్బార్ కాలనీ లో వేటూరి పారిజాతం, దేవేంద్రచారి ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో బట్టలు, తిండి వస్తువులు, పూర్తిగా కాలిపోవడంతో నిరాశ్రయులైన వారిని స్థానిక నాయకులు మెరుగు అశోక్, పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు అదేవిదంగా గడ్డం రవి 50కేజీ ల బియ్యం సహాయంగా అందించారు ఈ కార్యక్రమం లో మల్లోజు సత్యం, పెంచాల నర్సయ్య, వేటూరి శ్రీధర్, అంకతి అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## యాదవ విద్యావంతులు వేదిక జిల్లా కమిటీ ఎన్నిక



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,జూన్ 5 :** గురువారం రోజున యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ ఆదేశాల మేరకు, అఖిల భారత యాదవ మహాసభ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మేకల సంపత్ కుమార్ యాదవ్ సమక్షంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా యాదవ విద్యావంతుల వేదిక పూర్తిస్థాయి జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షులు గా నూనె సుధాకర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులుగా మంతపురి రాజేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా మొగిలి రాజ్ కుమార్ యాదవ్, కార్యదర్శులుగా సంగ రాజకుమార్ యాదవ్, బండారు లోకేష్ యాదవ్, ప్రచార కార్యదర్శిగా జిల్లెల ఓదెలు యాదవ్,అధికార ప్రతినిధిగా పోలవేని మహేందర్ యాదవ్, కోశాధికారిగా ఆత్మకూరు శ్రీకాంత్ యాదవ్, ముఖ్య సలహాదారులుగా కాత్రేవుల లచ్చన్న యాదవ్,పెంట సదానందం యాదవ్, కార్యవర్గ సభ్యులుగా బైకని రమేష్ యాదవ్,ముష్క అశోక్ యాదవ్ బొడ్డు దేవేందర్ యాదవ్ లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏ.ఎస్.ఆర్ సేవాస్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణదినోత్సవం వేడుకలు



**నర్సంపేట, ప్రజాజ్యోతి :** నర్సంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో టౌన్ సి.ఐ.రఘుపతిరెడ్డి చేతుల మీదుగా మామిడి మొక్కను నాటారు, అనంతరం వారుమాట్లాడుతూ. మానవ మనుగడ అంతరించి పోకుండా ఉండటానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి,భవిష్యత్ తరాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైఉందన్నారు, పర్యావ రణ వేత్త, ఉత్తమ సేవా అవార్డ్ గ్రహీత రాజశేఖర్ మాట్లాడుతూ ఓజోన్ పొర దెబ్బ తినకుండా,అధిక ఉష్ణోగ్రతలు అరికట్టడానికి ఇంధన కాలుష్యాన్ని నియంత్రించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో టౌన్ ఎస్.ఐ. రవికుమార్, ప్రతిభ స్వచ్ఛంద సంస్థ, అధ్యక్షుడు, గిరిగానిడ సుదర్శన్, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, కాసులవెంకటాచారి, గుంటి సంజీవ, పోలీసులు, వీరన్న, శ్రీలత, మహేష్, బిక్షపతి, రవిలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి, జూన్ 5 ,ప్రజా జ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలం, ఊకల్ గ్రామం పిల్లి కుంట తండాకు చెందిన అజ్మీరా రవి( లాయర్) కుమారుడు అజ్మీరా అభినవ్ చంద్ర అనారోగ్యంతో గురువారం మరణించగా,వారి ఆరింటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

**- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి..**

**- సిపిఐ,సిపిఎం జిల్లా కార్యదర్శిలు కొరిమి రాజ్ కుమార్, బందు సాయిలు**

**- వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో ధర్నా, నిరసన.**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూన్ 5 :** దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, బందు సాయిలు డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆపరేష న్ కగార్ ను నిలిపివేయాలని కోరుతూ సిపిఐ, సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ఉగ్రవాదులతో చర్చలు జరిపిన ప్రభుత్వం అసమానతల కోసం పోరాటం చేస్తున్న మావోయిస్టులను అతి కిరాతకంగా ఎన్కౌంటర్ లో చంపడం దుర్మార్గం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని మావోయిస్టుల తో శాంతి చర్చలు జరిపి జనజీవన స్రవంతిలో కలిసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అటవీ ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే అందుకే మావోయిస్టులను అంతం చేయాలని చూస్తుందని అన్నారు. 2026 లో ఆపరేషన్ కాగర్ పేరుతో మావోయిస్టు లను అంతం చేయాలనే దురుద్దేశంతో బిజెపి ప్రభుత్వం అత్యంత దుర్మార్గమైన చర్యకు పాల్పడుతుందని ఆరోపించారు. మావోయిస్టులు ఈ దేశ పౌరులేనని భారత రాజ్యాంగంలో జీవించే హక్కు ప్రతి మనిషికి కల్పించిందని రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మనిషిని మనిషి చంపుకోవడం ఏంటని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతున్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో వామపక్ష నాయకులు సోతుకు ప్రవీణ్ కుమార్, క్యాతరాజు సతీష్,వెలిశెట్టి రాజయ్య నేరెళ్ల జోసెఫ్ మాతంగి రామచందర్,శేఖర్, పొన్నగంటి లావణ్య,గోమాత,శ్రావణి,స్వరూప ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి

నడిగూడెం, జూన్ 5, ప్రజా జ్యోతి:
రెవిన్యూ గ్రామాలలో భూ భారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులలో భూ సమస్యలపై స్వీకరిస్తున్న దరఖాస్తులను నిరంతర ప్రక్రియగా కొనసాగించి దరఖాస్తులను స్వీకరించాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ



సత్యనారాయణ కోరారు.గురువారంమండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులలో కొందరు రైతులు సమయానికి దరఖాస్తులు ఇవ్వలేకపోయారని అలాంటి వారి కోసం రెవెన్యూ సదస్సులు పూర్తి చేసుకున్న గ్రామాలలోని రైతులు భూ సమస్యలపై ఇచ్చే దరఖాస్తులను స్వీకరించేందుకు మరో అవకాశం ఇవ్వాలని సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ సరిత కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడే బాధ్యత అందరిపై ఉంది : ఎంపీడీవో

నడిగూడెం, జూన్ 5 ,ప్రజా జ్యోతి:
ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించి, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో హరిసింగ్ అన్నారు. గురువారం అంతర్జాతీయ



పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని నడిగూడెంలో గల చౌదరి చెరువు కట్టపై కంప చెట్లను తొలగించి, మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాల్లో పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటేందుకు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, టీఏ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి

కోదాడ టౌన్, జూన్ 5(ప్రజా జ్యోతి):
పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. గురువారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని





వందరోజుల ప్రణాళిక అమలులో భాగంగా పట్టణంలోని 14 వ వార్డు శ్రీరామ నగర్ లో ఉమెన్ ఫర్ ట్రీ వనమహోత్సవం కార్యక్రమంలో మహిళలకు మొక్కలను పంపిణీ చేసి అనంతరం నాటి మాట్లాడారు.భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం వార్డులో డ్రైనేజీల వద్ద దోమల మందును పిచికారి చేయించి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ను ప్రారంభించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ సాయి లక్ష్మి, ఏ ఈ అంజలి, ఎస్సై సురేష్, ఈఈ భవాని, వెంకన్న, వార్డు ప్రజలు బొలిశెట్టి కృష్ణయ్య, నాగమల్లేశ్వరి, ఆర్పి మమత వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి తోనే భూ సమస్యలు శాశ్వత పరిష్కారం

### ఆర్డీవో సూర్యనారాయణ

కోదాడ టౌన్,జూన్ 5 (ప్రజా జ్యోతి):
భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతీ రెవిన్యూ సదస్సు లని కోదాడ ఆర్డీఓ సూర్యా నారాయణ అన్నారు. గురువారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ లో భూ భారతీ రెవిన్యూ సదస్సు ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ సమస్యల దరఖాస్తులను సదస్సు ల్లో అందజేయాలన్నారు. దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ వాజీద్ అలీ, డిప్యూటీ తాసిల్దార్ సూరయ్య,ఆర్ఐలు రాజేష్, జగదీష్, సీనియర్ శశిధర్, మాజీ సర్పంచ్ సంపేట రవిగౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ సంపేట ఉపేంద ఉపేందర్ గౌడ్, రైతులు సిబ్బంది ఉన్నారు.



# అధికార పార్టీ అండతో యదేచ్చగా ఇటుక, మట్టి దందా

## చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు అంతా నా ఇష్టం అంటున్న గుత్తేదారు

పాలక వీడు, జూన్ 5 ( ప్రజా జ్యోతి ):
పాలకీడు మండలంలో నల్ల మట్టి మాఫియా రెచ్చిపోతున్నారు.. విచ్చలవిడిగా సాగుతున్న అక్రమ రవాణా.. నిబంధనలు తుంగలోకి... చూసి చూడనట్టు అధికారులు...ఒక్క ట్రిప్పు మట్టి కావాలంటే రైతులకు సవాలక్ష అడ్డంకులు.. అడ్డుగా రైతుకు అక్కరకురాని చట్టాలు, మట్టి మాఫియాకు చట్టం చుట్టంగా మారిన వైనం.. తరలిపోతున్న సహజ సంపద. అడ్డు అదుపు లేకుండా నల్ల మట్టి వ్యాపారం, మామూళ్ల మత్తులో అధికారులు, రెడ్ కార్పొరేట్ వేసి మరి స్వాగతం పలుకుతున్న అధికారులంటూ మండలంలో ప్రజలు జోరుగా ప్రచారం.వివరలలోకి వెళితే సూర్య పేట జిల్లా పాలక వీడు మండలంలో ఆగని చెరువు మట్టి ద%శీ%దా కొత్త తండా దగ్గర నుండి దిర్సించెర్ల ఇటుక బట్టీలకు భారీ వాహనాలతో అతి వేగంగా మండల కేంద్రం నుండి పోలీసు, రెవిన్యూ ఆఫీసు దగ్గర నుంచి పోతున్న పట్టించుకోని అధికార యంత్రాంగం. గత 15 రోజుల నుంచి భారీ వివాహనాలు మట్టితో అతివేగంగా వెళ్లడం వల్ల గ్రామాల్లోని స్పీడ్ బ్రేకర్ల వద్ద మట్టి కిందపడటం తో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ మట్టి దందాపై వివిధ పత్రికలలో కథనాలు వెలుపడ్డా, ఏ ఒక్క అధికారి స్పందించకపోవడంపై పల విదించడం జరిగింది. ప్రస్తుతం ఇటుక బట్టీలకు వెళుతున్న మట్టి వాహనాలను ఆపక పోవటం పై పలు అనుమానాలు వ్యక్తం




అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో పొలాలకు భారీ వాహనాలతో మట్టితోలుతుంటేనే అధికారులు వాహనాలను ఆపి పత్రికా ముఖంగా వారికి పెనాల్టీ అవుతున్నాయి. అధికార పార్టీ నాయకుడు అండదండలు తోనే ఈ పని జరుగుతున్నదని, అందుకే అధికారులు స్పందించటం లేదని ప్రజలు అనుకొంటున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన న్యాయమూర్తులు, న్యాయవాదులు

మిర్యాలగూడ, జూన్ 05,( ప్రజాజ్యోతి ):
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మహిళా న్యాయవాదులు జూనియర్ న్యాయవాదు లు, కోర్టు సిబ్బంది ఉత్సాహంగా ట్రెజరర్ గొడ్డేటి సాయికుమార్,కంభం శ్రీనివాస్ రెడ్డి, ఎడవల్లి చంద్రశేఖర్ రెడ్డి,





మిర్యాలగూడ పట్టణంలోని కోర్టు సముదాయాల ప్రాంగణంలో గురువారం ఐదవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి వేణు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి సుజయ్ కుమార్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమా న్నిచేపట్టారు.మిర్యాలగూడ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు పాల్గొని కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ సోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నేతి సత్యనారాయణ, అలుగుబెల్లి భూపతి రెడ్డి, గోదాల వెంకట రెడ్డి, కర్ణం లింగయ్య,కొంక వెంకన్న, ధూపాటి మట్టయ్య, బాణాల ఉ మాశంకర్, సి హెచ్ వి డి ప్రసాద్, బివి రమణ,పగిడి ఆంజనే యులు,దేవులపల్లి శ్రీనివాస చారి, బొంగర్ల నాగరాజు,వీర్ల వినోద్, పెద్దమాంకిరణ్,అలుగుబెల్లి స్వరాజ్యం, అనంతుల గంగాభవాని కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొత్తలపాలెంలో జీవ ద్వాజ కార్యక్రమంలో పాల్గొన్న బడుగుల లింగయ్య యాదవ్, ఒంటెద్దు నరసింహారెడ్డి

పాలక వీడు, జూన్ 5(ప్రజా జ్యోతి):
గురువారం రోజు బోత్తలపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పార్వతి రామలింగేశ్వర స్వామి, సీతారామ లక్ష్మణ సమేత ఆలయ శిఖర, జీవద్వజ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, హుజూర్నగర్ బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి , పాలకవీడు మండల పార్టీ అధ్యక్షుడు కిస్టిపాటి అంజిరెడ్డి , హుజూర్నగర్ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి , నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు అరిబండి సురేష్ బాబు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు సత్యనారయణ రెడ్డి , కడియం వెంకటరెడ్డి , సీనియర్ నాయకులు కేవీఎన్ రెడ్డి , నేరేడుచర్ల మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు , నాయకులు రామారావు, కోటిరెడ్డి, భిక్షం, బోతలపాలెం మాజీ సర్పంచ్ బోగల వీరారెడ్డి , గ్రామ పార్టీ అధ్యక్షుడు రామినేని వెంకయ్య, ఉప సర్పంచ్ అందె వెంకటయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు



షేక్ మీరా, మాజీ గ్రామ రైతు సమన్వసమితి అధ్యక్షుడు అందె వెంకన్న, బీఆర్ఎస్ నాయకుడు షేక్ అమీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి

హాలియా,జూన్5(ప్రజా జ్యోతి) :
శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు.జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో



హాలియా ఉన్నత పాఠశాల ఆవరణలో మే నెలలో ప్రారంభమైన వేసవి ఉచిత కబడ్డీ శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి విచ్చేసి క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని బీద విద్యార్థులను శారీరకంగా మానసికంగా దృఢంగా చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఉచిత కబడ్డీ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఇట్టి అవకాశాలను గ్రామీణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉ న్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు.వేసవి సెలవుల్లో ఉచిత శిబిరాన్ని ఏర్పాటుచేసి శిక్షణ ఇచ్చిన కబడ్డీ కోచ్ శనగల ఎల్లయ్య ను అభినందించారు.ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న 30 మంది విద్యార్థినీ విద్యార్థులకు నల్లగొండ చంద్రయ్య మంగమ్మ మెమోరియల్ తరపున నల్లగొండ ఆంజనేయులు విద్యార్థులకు కబడ్డీ కిట్లను బహుకరించారు.కార్యక్రమంలో పిడి వెంకటరామిరెడ్డి,షేక్ జలీల్, వాడాల వెంకటయ్య,నరందాస్ అంజయ్య,షేక్ షరీఫ్,జానపాటి శ్రీను,నల్లగొండ శీను,పిఈటి లు సురేందర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, మహమ్మద్ షహీద్,ఆవుల చంద్రశేఖర్,లుకెందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణంతోనే మానవాళికి ఆరోగ్యం

### - మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి

హాలియా,జూన్5(ప్రజా జ్యోతి) :
మానవాళి మనుగడ బాగుపడాలంటే పర్యావరణం బాగుపడాలని హాలియా మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గా రెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ



పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హాలియా పురపాలక సంఘం పరిధిలోని మలిగి రెడ్డి లింగారెడ్డి వెంచర్ లో ఏక్ పెడ్ మాకే నామ్ థీమ్ తో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి ఆరోగ్యం బాగుపడాలంటే పర్యావరణం బాగుపడాలన్నారు. ప్రతి మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే తప్పనిసరిగా ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు,మెప్మా టీఎంసీ, ఆర్పీలు,మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులు

పాలక వీడు, జూన్ 5(ప్రజా జ్యోతి):
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులో భాగంగా గురువారం రోజు వరకు మూడు గ్రామాలు



మహంకాళి గూడెం (8) ,రావిపాడు (39), సజ్జాపురం (67) గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. అట్టి గ్రామాలలో మొత్తం114 దరఖాస్తులు వచ్చినాయి అని, శుక్రవారం ఉదయం 9 గంటలకు జాన్ పహాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఎం ఆర్ ఓ కమలాకర్ తెలిపారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు**
**-పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు**

హుజూర్ నగర్ జూన్ 5 (ప్రజా జ్యోతి)
ఈనెల 8న జిల్లా కేంద్రంలో నిర్వహించే సిపిఐ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు



మాట్లాడారు పేదల సమానత్వానికి మద్దతు పలుకుతూ, కార్పొరేట్ శక్తుల దోపిడిని వ్యతిరేకిస్తూ సిపిఐ కార్మికుల పక్షాన నిలుస్తుంది అన్నారు. విద్యా, ఉపాధి ఆరోగ్య రంగాలలో ప్రజలందరికీ సమాన అవకాశాలు ఉండాలని సిపిఐ కోరుకుంటుందన్నారు. రాష్ట్ర నాయకులు పాల్గొని జిల్లా మహాసభలో సిపిఐ నాయకులు కార్యకర్తలు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సిపిఐ నాయకులు మామిడి వెంకయ్య,సోమ గాని కృష్ణ, జడ వెంకన్న, చక్రాల స్టాలిన్, మామిడి నరసయ్య,చేన్నగాని సైదులు,యల్లావుల సురేందర్, చక్రాల వెంకటేశ్వర్లు, గొల్ల గోపు వీరేశం, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అమృత మిత్ర 2.0

చిట్యాల జూన్ 05(ప్రజా జ్యోతి):
చిట్యాల మున్సిపాలిటీలో వందరోజుల ప్రణాళికలో భాగంగా నాలుగవ



రోజు గురువారం నాడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డి శ్రీను ఆధ్వర్యంలో పదవ వార్డు నందు పాత శివనేనిగూడెం రోడ్డు ఎల్లమ్మ గుడి ప్రక్కన అమృత మిత్ర 2.0 కార్యక్రమంలో భాగంగా రెండు వందల మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,మాజీ కౌన్సిలర్ సిలువేరు మౌనిక శేఖర్, మున్సిపల్ మేనేజర్ నుజ్హాత్ ఫాతిమా, మెప్మా టిఎంసి ఎన్ సరిత,సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం శ్రవణ్,వార్డు అధికారి ప్రజా ప్రతినిధులు ప్రజలు మహిళా సంఘాలు మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బండారు చంద్రశేఖర్ పుట్టిన రోజు వేడుకలు

చిట్యాల జూన్ 05(ప్రజా జ్యోతి):
నల్గొండ జిల్లా నార్కట్ పల్లి పట్టణానికి చెందిన తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా నకిరేకల్ నియోజకవర్గ కార్యదర్శి బండారు చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా శాలువా తో సన్మానించి గజమాల



వేసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు కొల్లోజు శ్రీకాంత్,టియుడబ్ల్యూజే హెచ్-143 జిల్లా కార్యదర్శి చిరబోయిన మల్లేష్ యాదవ్,టిఈఎంజేయు ఉపాధ్యక్షుడు మారగోని శ్రవణ్ గౌడ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఐగా పదోన్నతి పొందిన ఎస్సై రంజిత్ రెడ్డి

కోదాడ టౌన్,జూన్ 5 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రంజిత్ రెడ్డి సీఐగా పదోన్నతి పొందారు. వారికి ప్రమోషన్ రావడం పట్ల పోలీసులు పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. కోదాడ పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహించి పట్టణంలోని అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు.



## ప్రపంచ బ్యాంక్ సహాయంతో
# మహిళలకు నైపుణ్య అభివృద్ధి పై శిక్షణ




**ఆర్మూర్ జూన్ 5 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండల ప్రజాపరిషత్ సమావేశ హాల్ లో ఆర్మూర్ డివిజన్ స్థాయిసమావేశం నిర్వహించటం జరిగింది ఐకేపీమహిళలకు గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక బృందాల మహిళలను పారిశ్రామిక వేత్తలుగాతీర్చిదిద్దాలనే సదుద్దేశంతో(అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెనియర్ అఫ్ ఇండియా) ప్రపంచ బ్యాంక్ నిధులతో భారత ప్రభుత్వ నిర్వహిస్తున్న ర్యాంప్ (రైసింగ్అండ్ యాక్సలెరేటింగ్ ఎంఎస్ఎం ఇ పెర్ఫార్మెన్స్ )లో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలతోసంయుక్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఔత్సాహిక మహిళలకు అవగాహన సదస్సు తదనంతరం పదిహేను రోజుల పరిశ్రమ నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్ మెళుకువలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిర్వహించడం జరగనుంది. ఆచరణీయ పరిశ్రమలకు ఉద్యమి రిజిస్ట్రేషన్ బ్యాంకుల ద్వారా ఋణ సహాయం కూడా ఇప్పించడం జరుగుతుంది.ఈ రోజు ర్యాంప్ అవగాహనసదస్సులోప్రాజెక్ట్ ఆఫీసర్ మహమ్మద్ కాశీమ్,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్అనిల్ ఆర్మూర్ ఏపీయం గంగారాం,ఏపీఎం బాల్కొండ గంగాధర్,ఏపీఎం నాన్ ఫోమ్ గంగాధర్,వివిధ మండలాల మహిళా సంఘ సభ్యులుపాల్గొన్నారు .

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా
# మొక్కను నాటిన న్యాయమూర్తి శ్రీదేవి



**ఆర్మూర్ జూన్ 5 ప్రజాజ్యోతి** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆర్మూర్ లోని కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన ఆర్మూర్ సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీదేవి,అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ సరళ, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గడుగు గంగాధర్, అదేవిధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియచేస్తూ పర్యావరణ పరిరక్షణ ర్యాలీని ఆర్మూర్ కోర్టు ప్రాంగణమునుండి అంబేద్కర్ చౌరస్తావరకు నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగటడి ఆనంద్, సంయుక్త కార్యదర్శి మద్దుల గంగాధర్, గ్రంథాలయ కార్యదర్శి శ్రావణ్ కుందారం, సీనియర్ న్యాయవాది లోక భూపతిరెడ్డి, పిపి ఖాందేశ్ శ్రీనివాస్,మాజీ అధ్యక్షులు చిలుక కిష్టయ్య,న్యాయవాదులుకోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ పాఠశాలల్లో
# నిబంధనలకు విరుద్ధంగా యూనిఫామ్స్ అమ్మకాలు



**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ జూన్ 05** పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు విక్రయించకూడదన్నారు. పాఠశాలల్లో యూనిఫారమ్స్, బూట్లు అమ్మకాలు చేపట్టకూడదని %ూణూఖ (ూ) - ఝూ-+ూ% విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (%ూణూఖ) ూ% - తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ (%ఝూ%) గిరిజన విద్యార్థి సంఘం (%+ూ%) విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బాన్సువాడ మండల విద్యాధికారి (%వీజూ%) కు వినతి పత్రం అందజేయడం అందజేశామన్నారు . ఈ సందర్భంగా %ూణూఖ(ూ%) జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్,%ఝూ% జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్,%+ూ% జిల్లా అధ్యక్షులు సభవత్ వినోద్ లు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రతి సంవత్సరం జూన్ మాసంలో విద్య సంవత్సరం ప్రారంభంలోనే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫారమ్స్ మరియు బూట్లు సాక్స్ లు అధిక ధరలకు, అధిక లాభాల కోసం, ప్రైవేట్ పాఠశాలల యాజ్యమాన్యాలు అమ్ముకుంటున్నారన్నారు దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లి తండ్రులు అనేక ఇబ్బందులు పడి, పిల్లల చదువులకోసం అప్పులు తెచ్చి బాడీ లో చేర్పిస్తే, స్కూల్ ఫీజులకే భారం అనుకునే తల్లి తండ్రులకు ఈ పాఠ్యపుస్తకాలు యూనిఫారమ్స్ అమ్మకాలతో మరో బారం వారీపై పడుతుందన్నారు. కావున ప్రైవేట్ విద్య సంస్థల్లో కూడా పాఠ్య పుస్తకాలు మరియు యూనిఫారమ్స్, బూట్లు సాక్స్ లు విక్రంచకుండా విద్యాధికారులు ప్రతి విద్య సంస్థలో నిఘా పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్య సంస్థలపై విద్యార్థుల ఆధ్వర్యంలో తగిన కార్యాచరణ చేపడుతమని విద్యార్థి సంఘం నాయకులు హెచ్చరించారు.

## పేదింటి ఆడపిల్లల వివాహాలకు పుస్తే,మట్టెలు అందజేత

### - వధువులకు చీరలను అందజేసిన శ్రీ కల్కి భగవాన్ ఆలయం



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 5.** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన అయిత బాలచంద్రం లలిత దంపతులు కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మ్యాదరి స్వప్న నాగరాజుల కుమార్తె మ్యాదరి సదా,మద్నూర్ మండలం సుల్తాన్ పేట్ గ్రామానికి చెందిన అమృత వార్ పోషవ్వ అనుమబోయి ల కుమార్తె అమృతవార్ మహిత ల వివాహాలకు పుస్తె మట్టే లను, వధువులకు చీరలను శ్రీ కల్కి భగవాన్ ఆలయం ద్వారా అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో కోట్ల రూపాయల డబ్బు ఉన్న పేదవారికి సహాయం చేయాలనే ఆలోచన కొద్దిమందిలో మాత్రమే ఉంటుందని అలాంటి వారిలో అయిత బాలచంద్రం లలిత దంపతులు ఇప్పటివరకు 33 మంది ఆడపిల్లల వివాహాలకు అందజేయడం జరిగిందని,108 మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తే,మట్టలు ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సామాజిక సేవ కునిదర్శనమని వారికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్, గోవింద్ భాస్కర్,పార్శి కామ్ శెట్టి,ఎర్రం విజయ్ కుమార్,పప్పుల శ్రావణి,పబ్బ జ్యోతి,పాత స్వరూప,పబ్బు స్వప్న లు పాల్గొనడం జరిగింది.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**బాల్కొండ ఆర్ సి జూన్ 5 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో మున్సిపాలిటీలో సి డి ఎం ఏ ఆదేశాల మేరకు వందరోజుల కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రాథం చెరువు కట్ట పైన మహిళా సంఘం సభ్యులతో కలిసి చెట్లు నాటడం జరిగింది. వన మహోత్సవంలో కార్యక్రమంలో భాగంగా ఈరోజు మొక్కలను నాటడం జరిగింది మరియు ఇంటింటికి మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ర్యాలీ నిర్వహించడం జరిగింది. చెరువు ప్రాంతంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం జరిగింది. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. కార్యక్రమంలో గౌరవ కమిషనర్ గోపు గంగాధర్. ఎస్సై మహేష్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు. నాయకులు. మున్సిపల్ మేనేజర్ నరేందర్. వార్డ్ ఆఫీసర్లు.మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ చట్టం పై అవగాహన సదస్సు

### పాల్గొన్న ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి రెడ్డి




**ఆర్మూర్ జూన్ 5 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలంఅంకాపూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి, పరిశీలించారు.ఆయనమాట్లాడుతూ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తూ కొందరు భూ సమస్యలపై పోరాటం చేస్తున్నారని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా అయినా రైతులసమస్యలుపరిష్కరించాలని కొందరివి భూములున్న పట్టలు లేకపోవడం కొలతలకు భూములు లేకపోవడం ఇలా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని వీటిని భూభారతి చట్టం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.

## ప్రవేట్ పాఠశాలలో

### నిబంధనలకు విరుద్ధంగా యూనిఫామ్స్ అమ్మకాలు..?

**ప్రజా జ్యోతి, ఆర్.సి బాన్సువాడ (జూన్ 05)** ప్రైవేట్ పాఠశాలలో యూనిఫారమ్స్, బూట్లు అమ్మకాలు చేపట్టకూడదని పిడిఎస్యు (ఎస్) టి.ఎస్.పి,- జివిఎస్ (ఎస్) విద్యార్థి సంఘాలు గురువారం డిమాండ్ చేశారు.ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు (ఎస్) తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ డీఎస్పీ, గిరిజన విద్యార్థి సంఘం జి వి ఎస్, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బాన్సువాడ మండల విద్యాధికారి ఎంఈఓ కు వినతి పత్రం అందజేయడం అంతా చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా పిడిఎస్యు (ఎస్)జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్, టి ఎస్ పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్,జివిఎస్ జిల్లా అధ్యక్షులు సభవత్ వినోద్ లు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రతి సంవత్సరం జూన్ మాసంలో విద్య సంవత్సరం ప్రారంభంలోనే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫారమ్స్ మరియు బూట్లు సాక్స్ లు అధిక ధరలకు, అధిక లాభాల కోసం, ప్రైవేట్ పాఠశాలల యాజ్యమాన్యాలు అమ్ముకుంటున్నారన్నారు. దీని వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థుల తల్లి తండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారని , పిల్లల చదువులకోసం అప్పులు తెచ్చి పాఠశాలలో చేర్పిస్తే స్కూల్ ఫీజులే భారం అనుకునే తల్లి తండ్రులకు ఈ పాఠ్యపుస్తకాలు యూనిఫారమ్స్ అమ్మకాలతో మరో భారం వారీపై పడుతుందన్నారు. కావున ప్రైవేట్ విద్య సంస్థల్లో కూడా పాఠ్య పుస్తకాలు,యూనిఫారమ్స్, బూట్లు సాక్స్ లు విక్రంచకుండా విద్యాధికారులు ప్రతి విద్య సంస్థలో నిఘా పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్య సంస్థల పై విద్యార్థుల ఆధ్వర్యంలో తగిన కార్యాచరణ చేపడుతమని విద్యార్థి సంఘం నాయకులు హెచ్చరించారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ రాజశేఖర్



**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ జూన్ 05** కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలములోని పోతంగల్ వెళ్లే రహదారిపై వాహనాలను బీర్కూర్ ఎస్సై రాజశేఖర్ ఆయన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల పత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు వాహనాలపై చలానాలు ఉంటే వెంటనే కట్టివేయాలన్నారు వాహనాలు నడిపేటప్పుడు లైసెన్స్ కలిగి ఉండాలని అతివేగంగా డ్రైవ్ చేయవద్దని తెలిపారు అదేవిధంగా ఇన్సూరెన్స్ రోడ్ టాక్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు వాహనాలు అతివేగంగా నడపడం వల్ల మీకు మాత్రమే నష్టం కాకుండా, ఎదుటి వాళ్ల ప్రాణాలకు ప్రమాదాలు కలిగే అవకాశాలు ఉన్నాయన్నారు.అలా జరగకుండా అతివేగంగా డ్రైవింగ్ చేయవద్దని సూచనలు చేశారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కలెక్టర్




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 5.** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వాన్ కామారెడ్డి మార్కెట్ యార్డులో అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ మరియు వారి సిబ్బంది సమక్షంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచిస్తూ జ్యూట్ బ్యాగ్స్ వాడాలని తెలియజేస్తూ మార్కెట్ యార్డ్ లో కూరగాయలు కొనడానికి వచ్చిన ప్రజలకు జ్యూట్ బ్యాగ్స్ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మరియు నేషనల్ గ్రీన్ క్రాప్ స్ కన్వీనర్ సిద్ధిరాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .

# విద్యా హక్కు చట్టం అమలు చేయాలి





**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 5:** కామారెడ్డి కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ ఆధ్వర్యంలో సెక్షన్ 12 1 సీ ప్రకారం 25% ఉచిత సీట్ల అమలుకు పిటిషన్ ఇవ్వడం జరిగింది 2025%-%26 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఖచ్చితంగా అమలు చేయాలని విజ్ఞప్తి పౌర హక్కుల కోసం పని చేస్తున్న జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థ కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సి సి ఆర్ కామారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కి, జిల్లా విద్యా అధికారి కి వినతి పత్రం సమర్పించింది.ఈ వినతి పత్రంలో, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25% సీట్లు ఆర్థికంగా మరియు సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు ఉచితంగా ఇవ్వాలని, సెక్షన్ 12(1)(సి) ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం అమలు లోపాలు, రీయింబర్స్‌మెంట్ జాప్యం, సమాచారం లోపం వంటి అంశాలపై సి సి ఆర్ లోతుగా చర్చించింది సి సి ఆర్ ప్రతినిధులు 7 ముఖ్యమైన ప్రతిపాదనలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను సమర్పించారు. ఈ చర్యలు విద్యా సమానత్వాన్ని సాధించడంలో కీలకంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ పిటిషన్ కోసం పనిచేసిన సి సి ఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ కుమార్ మంచికట్ల గారు, సిసిఆర్ మిషన్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మరియు కేంద్ర కమిటీ సభ్యులు అశోక్ కాకర్ల గారి ఆధ్వర్యంలో కామరెడ్డి జిల్లాలకు చెందిన ప్రతినిధులు - జోనల్ సెక్రటరీ కరీమోద్దీన్, జిల్లా కార్యదర్శి బూర్ల శ్రావణ్ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ భాస్కర్, మీర్జాపురం రామకృష్ణ, సాయన్న తదితరులు పాల్గొనటం జరిగిందిఈ కార్యక్రమంలో విద్యా వేత్తలు, యువనాయకులు పాల్గొని, ఈ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. పేద విద్యార్థులకు ఇది ఒక ఆశల కిరణంగా నిలుస్తుంది.

## కుష్టు వ్యాధిగ్రస్తుల వివరాలు డిజిటల్‌లో పొందు పర్చాలి

### - నోడల్ అధికారులకు శిక్షణ తరగతులు




**నిజామాబాద్(షేక్ గౌస్) , జూన్ 5:** ప్రతి పీహెచ్సీలోని ఆశా, ఏఎన్ఎంలు ఇంటింటి తిరిగి కొత్తగా లెప్రసీ వ్యాధిగ్రస్తులను గుర్తించి 'నీకుష్ట 2.0' ద్వారా డిజిటల్‌గా నమోదు చేసి చికిత్స ఇవ్వాలి" అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజశ్రీ అన్నారు. జిల్లాలో కుష్టు వ్యాధిని పూర్తిగా తగ్గించేందుకు ఆరోగ్య శాఖ చర్యలు వేగవంతం చేసింది. అందులో భాగంగా నోడల్ అధికారులకు "నీకుష్ట 2.0" డిజిటల్ విధానంపై జిల్లా కేంద్రం లో శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర ఎయిడ్స్ మరియు లెప్రసీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డి. జాన్ బాబు హాజరయ్యారు. ఈ శిక్షణను లెప్రా సొసైటీ ద్వారా నిర్వహించారని, శిక్షణ పొందిన అధికారులు తమ పీహెచ్సీల్లో మరింత మందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. 2027 నాటికి దేశాన్ని లెప్రసీ రహితంగా మార్చడమే లక్ష్యమని వారు చెప్పారు.

## బక్రీద్ ఏర్పాట్ల పై మున్సిపల్ కమిషనర్ సమీక్ష




**నిజామాబాద్, జూన్ 5:** బక్రీద్ పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలో శుభ్రత పనులను పటిష్టంగా నిర్వహించేందుకు మున్సిపల్ కమిషనర్ ఎస్. దిలీప్ కుమార్ గురువారం సానిటేషన్ సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జంతుల %ఖుర్వ%ను వెంటనే తొలగించాలనీ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటి నుంచి, చెత్త కూడళ్ల నుంచి మాంసం వ్యర్థాలను సకాలంలో తీసిపారేయాలి అని సానిటరీ ఇన్‌స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రాంతానికి సంబంధించిన జవాన్ల ఫోన్ నంబర్లు స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయాలి అని తెలిపారు. కాలువలు శుభ్రంగా ఉండేలా చూడాలని, వాటిలో నీరు నిలవకుండా , లార్వా నివారణ కోసం స్ప్రేలు, ఫాగింగ్ చర్యలు నిరంతరం కొనసాగించాలి అని సూచించారు. ప్రజల నుంచి శుభ్రతపై ఏ ఫిర్యాదూ రావద్దని, సమస్యలుంటే వెంటనే స్పందించే విధంగా సిబ్బంది పని చేయాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, ఎంహెచ్ఓ, సానిటరీ సూపర్వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, అన్ని జవాన్లు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్లో ఇద్దరికి జైలు శిక్ష

**నిజామాబాద్ క్రైం, ప్రజాజ్యోతి, జూన్ 5 :** మద్యం తాగి వాహనాలు నడిపిన 14 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ గురువారం కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ముందు హాజరు పరిచారు. 11 మందికి రూ.19 వేల జరిమానా విధించారు. నిజామాబాదు శివాజీనగర్ కు చెందిన మాతంగి సాయికుమార్ పూలంగ్ కు చెందిన అభిద్ తండ్రి సలీం ఖాన్‌కు మూడు రోజుల జైలు శిక్ష విధించారు.



## గురుకుల బ్యాక్ లాగ్ సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం



**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 5 :** నిజామాబాద్‌లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల(బాలుర-2)లో 6, 7, 8వ తరగతుల బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆన్లైన్లో స్వీకరిస్తున్నామని ప్రిన్సిపల్ సూర్యకాంత్ రెడ్డి తెలిపారు. మైనారిటీలతో పాటు %ూజ, ూు, దీజ, ూజ% వర్గాలకు చెందిన విద్యార్థుల దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఈ నెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాల కోసం 7 9 9 5 0 5 7 9 0 4 , 9573490389 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం బడిబాట ముఖ్య ఉద్దేశం

మెదక్ (ప్రజాజ్యోతి )జూన్ 05 :
సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం
బడిబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని వీడియో సమావేశ హాల్లో బడిబాట కార్యక్రమం పై నిర్వహణ పై రివ్యూ కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రేపు బడిబాట కార్యక్రమం పై పంచాయతీ సెక్రెటరీ, ఉపాధ్యాయుల సమన్వయంతో గ్రామసభలు నిర్వహించి తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్య ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని, అలాగే అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు ఈ గ్రామసభలో పాలు పంచుకునేలా చూడాలన్నారు.
ప్రతి, బాల, బాలికలు పాఠశాలలో అడ్మిషన్ పొందేలా ప్రత్యేక శ్రద్ధతో బడి బాట నిర్వహించాలని,లిజూన్ 6 నుంచి జూన్ 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.
పాఠశాలల్లో బాల బాలికల విద్యార్థినుల డ్రాప్ ఔట్ నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో పాఠశాలలో బాలికల నమోదు శాతం పెంపొందించడం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో మరుగుదొడ్లు వినియోగంలో ఉండాలి బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలల్లో విద్యార్థులుగా నమోదయ్యేలా చర్యలు



తీసుకోవాలని,
ఇంటింటి సర్వే చేపట్టి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలు ఎక్కడ డ్రాప్ ఔట్ కాకుండా చూడాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సైతం బడిబాట కార్యక్రమంలో పాల్గొంటూ బాలికలు ఎక్కడ విద్యకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట బాలికల బాలికలు పదవ తరగతి ముగిసిన తర్వాత కూడా ఇంటర్ చదివేల వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మండల సూపర్వైజర్ వారి పరిధిలో గల బాలికల పై శ్రద్ధ వహిస్తూ వారు చదువు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.
జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పట్టణాలలో వార్డు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ బాల కార్మికులు తప్పకుండా చర్యలు తీసుకోవాలని, పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలలో నమోదు కావాలని అన్నారు. జూన్ 8 నుంచి జూన్ 10 వరకు 3 రోజులపాటు ఇంటింటికి తిరిగి పిల్లలందరూ పాఠశాలలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలు సేకరించి ప్రతి గ్రామంలో గ్రామ రిజిస్టర్లు నమోదు చేయాలని అధికారులకు సూచించారు.
జూన్ 06న ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి బడిబాట కార్యక్రమంలో జరిగిన పురోగతిని చర్చించాలని, జూన్ 07 ఇంటింటికి బడిబాట, జూన్ 11 న పాఠశాలకు సంబంధించి న వారితో సమావేశం నిర్వహించి విద్యార్థులందరినీ నేర్చుకోవాలి 12 తేదీ రోజు బడి ప్రారంభం చాలా గొప్పగా నిర్వహించాలని తెలిపారు.
13 నుండి 15 వ తేదీ వరకూ ప్రాథమిక విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించాలని విద్యాశాఖ అధికారి సూచించారు.
జూన్ 16 న బాలికల విద్యా ప్రాముఖ్యతను వివరించాలని జూన్ 18న ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఐవిపి ప్యానల్ ద్వారా డిజిటల్ విద్యాబోధన విద్యార్థులకు ప్రారంభించాలని, విద్యార్థులచే మొక్కలు నాటించాలని, జూన్ 19న క్రీడ పోటీలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారి అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ఇంటర్మీడియట్ అధికారి మాధవి,, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వెల్ఫేర్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ఉపాధ్యక్షుడిగా...

### -సాదు సత్యనారాయణ



మనోహరబాద్, జూన్ 05 ( ప్రజా జ్యోతి)
మండల బీజేపీ నూతన కమిటీని మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, ప్రకటించారు.మండల బీజేపీ ఉ పాధ్యక్షుడుగా ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సాధు సత్యనారాయణ, ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షుడు ఇతర నాయకుల సూచనలు సలహాల తో పార్టీని బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.తనకు ఈ అవకాశం కల్పించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్యవంతమైన జీవితానికి చెట్లు దోహదపడతాయి

### జూనియర్ సివిల్ జడ్జ్,న్యాయమూర్తి హేమలత

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)
ఆరోగ్యవంతమైన జీవితానికి (మొక్కలు)చెట్లు ఎంతో దోహదపడతాయని నర్సాపూర్ కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జ్, న్యాయమూర్తి హేమలత అన్నారు. గురువారం నర్సాపూర్



కోర్టులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో జడ్జ్ మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యావత్ మానవాళికి ఆక్సిజన్ ప్రసాదించుటకు ఆరోగ్యవంతమైన జీవితం కొనసాగించడానికి అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు యువతీ, యువకులు మొక్కలు నాటాలన్నారు. పచ్చటి ఆహ్లాదకరమైన వాతావరణం ప్రజలందరూ జీవితాన్ని కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో అసపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్'తో నర్సాపూర్ ఏ.ఎస్.ఐ. హైమత్, సీనియర్ న్యాయవాది ఎండి ఇక్బాల్ అలీ జాఫర్, లీగల్ సర్వీస్ న్యాయవాది సి.హెచ్. స్వరూప రాణి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ మధు శ్రీ శర్మ, రవి నాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి, వెంకటేష్, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీస్ సిబ్బంది, ఎక్సైజ్ కానిస్టేబుల్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

### మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా

శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 05:

శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన బొల్లు మానెమ్మ మృతి చెందడం జరిగింది,విషయం గ్రామస్తుల ద్వారా



తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం నగదు 5000 వేల రూపాయలు అందజేశారు, వారి వెంట మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి,నాయిని వేమారెడ్డి,చిక్కుడు బాలేష్,బొగ్గుల శ్రీనివాస్,కుమ్మరి శంకర్,అశోక్ గుప్తా,కండగారి కృష్ణ,మంగళ్ దుర్గయ్య,బొల్లు నరసయ్య,ఉట్ల శ్రీనివాస్,బొగ్గుల కుమార్,శ్రీనివాస్, బెస్త మల్లేశ,తదితరులు గ్రామస్తులు ఉన్నారు,

## వైభవంగా నాగపూర్ లో గంగమ్మ విగ్రహ ప్రతిష్ట

### గ్రామాలన్నీ సుభిక్షంగా ఉండాలి

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 05 :
గంగమ్మ తల్లి దయతో గ్రామాలన్నీ సుభిక్షంగా ఉండాలని శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు కోరినట్టు తెలిపారు. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా చివరి రోజైనా గురువారం గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు మెదక్





ఎమ్మెల్యే రోహిత్ రావు హాజరు కాగా వేద పండితులు పూర్ణకుంభంతో ముదిరాజ్ సంఘం చైర్మన్ ప్రకాష్, వైస్ చైర్మన్ సెక్రటరీ పురం జయరాములు, ముదిరాజ్ సంఘ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అమ్మ వారికీ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని గ్రామాల ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలన్నారు. ఆధ్యాత్మిక వైపు ప్రజలను మళ్లీస్తే గ్రామాలలో భక్తి మార్గం పెరగడానికి దోహదపడుతుందని అన్నారు. భక్తితో ఒక క్రమశిక్షణ కలుగుతుందన్నారు. భవిష్యత్తు లో అంచలంచెలుగా గ్రామానికి అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రజా క్షేమంలో ముందు ఉంటానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు లక్కర్ శ్రీనివాసు, ఎం ఎస్ ఎస్ అధ్యక్షుడు పరుశురాం గౌడ్, సుప్రభాత్ రావు, ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు
ఎమ్మెల్యే కి ముదిరాజ్ సంఘం తరపున ఆలయ కమిటీ చైర్మన్ ప్రకాష్ మరియు ముదిరాజ్ సంఘ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువా తో ఘనంగా సన్మానించారు.ఖ

## నూజివీడు సీడ్స్ వారి ఆధ్వర్యంలో సుబిజ్ కిసాన్ రైతు అవగాహన సదస్సు.

అల్లాదుర్గం జూన్ 05 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం మండలం చేవెళ్ల గ్రామంలో రైతు అవగాహన సదస్సుకు నూజివీడు సుభీజ్ కిసాన్ రైతులందరు హాజరయ్యారు ఈ సందర్భంగ నూజివీడు( టి ఎస్ ఎం) జై కుమార్ గారు మాట్లాడుతు నూజివీడు కంపెనీ రైతులకు అవసరమయ్యే సరికొత్త వంగడాలను అందిస్తుందని అలాగే ప్రస్తుతం అధిక సాంద్రత పద్ధతిలో రైతులకు అవసరమయ్యే అన్ని రకాల నూతన పత్తి రకాలైన విజేత, సిరి,మరియు నవనీత్,ఆద్య, అర్మిత రకాల గురించి వివరించడం జరిగింది అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి విత్తడం వల్ల రైతులు అధిక దిగుబడులు పొందవచ్చునని అలాగే చమత్కార్ మందును 45 రోజులు 65 రోజులకు రైతులు పిచికారి చేసినట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చునని రైతులకు ఈ సందర్భంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ కంపెనీ మేలైనటువంటి వంగడాలను రైతులకు



అందించాలని నూజివీడు పత్తి విత్తనాలు వాడటం వల్ల రైతులందరు అధిక దిగుబడి సాధిస్తున్నారని ఈ సందర్భంగ వివిధ గ్రామాల నుంచి వచ్చిన సుబిజ్ కిసాన్ రైతులు వారి అనుభవాలను చెప్పుకోవడం జరిగింది. వరిలో కూడ అధిక దిగుబడి నిచ్చే పుష్కల్, సింధు మరియు సంధ్య ఎన్ఎస్ఎల్ 1010 రకాలు కూడా మంచి దిగుబడిస్తున్నాయని రైతుల ఎక్కువ మొత్తంలో ఈ యొక్క విత్తనాలు వాడినట్లయితే మంచి దిగుబడులు సాధించి అభివృద్ధి పథంలో నడుస్తారని ఈ సందర్భంగ వివరించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ఏవో రాజు గారు హాజరయ్యారు.

## తల్లిదండ్రులులేని యువతి వివాహానికి దాతల సహకారం

### -పుస్తె మెట్టెలు అందజేసిన గోలి మమత- సంతోష్ దంపతులు.

గజ్వేల్ జూన్ 05 ప్రజా జ్యోతి..

తల్లిదండ్రులు లేని అనాథ యువతి వివాహానికి మేమున్నామంటూ



మానవతావాదులు మానవత్వంతో ముందుకు వచ్చి వివాహ పెద్దలుగా మారి చిన్నార్సాని అనూష – మధు నూతన వధూవరుల వివాహం జరిపించారు. ఎవరు లేరని అధైర్య పడవద్దు, అండగా ఉంటామని మానవత్వం చాటుకుని పుస్తె మెట్టెలు అందించారు గోలి మమత– సంతోష్ దంపతులు. బుధవారం గజ్వేల్ డా.అంబేద్కర్ ఫంక్షన్ హాల్ లో తల్లిదండ్రులు లేని యువతి చిన్నార్సాని అనూష – మధు వధూవరుల వివాహానికి హాజరై వారిని ఆశీర్వదించి దాతలు బహుకరించిన పెళ్లి సామగ్రిని అందజేయడం జరిగిందని సిద్దిపేట జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు డా.దేశబోయిన నర్సింలు, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు నా అనేవారు ఎవరు లేరని ఎప్పుడు కూడా కృంగిపోవద్దని ఎంతోమంది మానవత్వంతో అండగా నిలబడతారని మనోధైర్యంగా ఉండాలని అధైర్యపడవద్దన్నారు. తల్లిదండ్రులు లేని యువతిని వివాహం చేసుకోవడానికి ముందుకు వచ్చిన మధును ప్రత్యేకంగా అభినందించారు. జీవితాంతం తల్లిదండ్రులు లేని లోటు లేకుండా క్షేమంగా చూసుకోవాలని సూచించారు. అనూష తల్లిదండ్రులు చనిపోయిన నాటి నుంచి జిల్లా బాలసదనంలో ఉంటూ విద్యాభ్యాసం కొనసాగించిందన్నారు. చదువులు పూర్తయిన తర్వాత వివాహం చేసుకోవడం జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన అనూష వివాహానికి అఖిల రాజ్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్ఐ తౌడ సత్యనారాయణ, సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, బిక్కుమల్ల సంతోష్ గుప్త లు కలిసి క్వింటాల్ 75 కిలోల బియ్యం అందజేశారు. ఎన్ఆర్ఐ సరిత, కండక్టర్ జయేందర్ రెడ్డి డ్రెస్సింగ్ టేబుల్ బహుకరించారు. బాలల పరిరక్షణ అధికారి రాజు రైస్ కుక్కర్ అందజేశారు. జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు పట్టు వస్త్రాలు అందజేశారు. అనూష వివాహానికి సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు బాలచంద్రం, అంజమ్మ, మంజుల,ఎస్ ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, యాదగిరి, కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మహీంద్రాలో నాలుగోసారి విజయ డంకా మోగించిన సీఐటీయూ

జహీరాబాద్, జూన్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )
నియోజకవర్గం జహీరాబాద్ పట్టణ సమీప కేంద్ర పరిధిలో గల మహీంద్రాలో నాలుగోసారి విజయ డంకా మోగించిన సీఐటీయూ ఈ విజయం కార్మికుల ఐక్యతకు నిదర్శనం, ఈ విజయం కార్మికులకు అంకితం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మహీంద్రా అండ్ మహీంద్రా పరిశ్రమల్లో జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సిఐటియు 4వ సారి విజయ డంకా మోగించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు మాట్లాడుతూ కార్మికులు కార్మికుల ఐక్యతకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని కార్మికుల ఐక్యతతోనే విజయం సాధించామని కార్మికులకు సిఐటియు తరపున ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని కార్మికుల హక్కులకు కట్టుబడి ఉన్నామని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు . జహీరాబాద్ నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ యావత్తు పూర్తిగా స్థాయిలో విపరీతమైన ఒత్తిడికి గురిచేస్తూ భయభ్రాంతులకు గురిచేసి ప్రభుత్వంలో ఉన్న ఇద్దరు కార్పొరేషన్ చైర్మన్లు సైతం ఈ దాంట్లో ఎన్నికల్లో కృషి చేసినా, బెదిరించినా కార్మికులు సిఐటియును గెలిపించడం ఎర్రజెండాను, ఐక్యతను ముందు కు తీసుకెళ్ళే ప్రయత్నముకు నిదర్శనమని కార్మికులకు సిఐటియు ధన్యవాదాలు అభినందనలు తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం, కార్యదర్శి సాయిలు, నాయకులు రాజిరెడ్డి కనకారెడ్డి నరేష్





అధ్యక్షులు విజయ సాధించిన సందర్భంగా కార్మికుల భారీ విజయోత్సవ ర్యాలీని నిర్వహిస్తూ బాణా సంచా పేలుస్తూ విజయోత్సవ ర్యాలీని ముందుకు తీసుకెళ్లారు. వందలాది మంది కార్మికులు చుక్కారాములుని అభి నందించారు. ఈ నారాయణ వివిధ పరిశ్రమల నాయకులు పాల్గొన్నారూ

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

జహీరాబాద్, జూన్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )
సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామం లో ఇళ్లకు ఆనుకొని విద్యుత్ వైర్లు ఉండగా, దానికి తోడు ఇనుప స్థంభం ఉ



ఒడడంతో ప్రజలు కరెంట్ షాక్ కు గురయే ప్రమాదం ఉంది. ఓ వ్యక్తి నూతనంగా ఇంటిని నిర్మించున్నాడు కానీ ఆ ఇంటికి అనుకుని విద్యుత్ వైర్లు వున్నాయి. అటుపక్క ఎవరైనా వెళ్ళితే కరెంట్ షాక్ గురవుతున్నారు. పలు మార్లు అధికారులకు తెలిపిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే పలుకుబడి ఉన్న రాజకీయ నాయకుల ఇళ్ల దగ్గర ఉంటే రాత్రికి రాత్రే పనులు చేస్తారు. కానీ సామాన్య ప్రజల బాధను తెలిపిన విద్యుత్ అధికారులు పటించుకోరు. కావున పై స్థాయి అధికారులు స్పందించి ఇంటికి ఆనుకొని ఉన్న వైర్లను, ఇనుప స్థంభం ను తొలగించాలని కోరుతున్నారు.

## భూ భారతి చట్టం రైతులకు వరం లాంటిది

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 05 :
ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతం గా ఉన్న భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారతి(ఆర్.ఓ.ఆర్.) రికార్డ్స్ ఆఫ్ రైట్స్ యాక్ట్ ప్రవేశపెట్టడం జరిగిందని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు.గురువారం కొల్చారం మండలం రంగంపేట గ్రామం భూభారతి రెవెన్యూ సదస్సు ను కలెక్టర్ సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడారు. భూభారతి విశిష్టతను తెలియజేశారు. హెల్ప్ డెస్కుని వినియోగించు కోవాలని సూచించారు. దరఖాస్తులను నింపడంలో పొరపాట్లు చేయరాదని చెప్పారు. అధికారులు కూడా సంబంధిత లబ్ధిదారులతో ముందుగా మాట్లాడాలని, వారి సమస్యలు తెలుసుకో వాలని, తద్వారా పరిష్క రించడం సులభతర మవుతుందన్నారు.రికార్డులలో ఉన్న తప్పులను సరి చేయడం జరుగుతుందని లబ్ధిదారులు కూడా సహనం పాటించాలన్నారు.భూభారతిలో ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, అందుకు కావలసిన పత్రాలను కూడా సమర్పించాలన్నారు. ఏమైనా సందేహాలు, అపోహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్ చారి, రెవెన్యూ అధికారులు సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## లేక దుడలను ఆవులను తరలిస్తే చర్యలు తప్పవు

– కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి



తాండూర్ జూన్ 05 ప్రజా జ్యోతి : ఈనెల 7న జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా ఇతర ప్రాంతాలకు లేగ దూడలను ఆవులను తరలించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లేగ దూడలను, ఆవులను తరలించకుండా ప్రత్యేక చెక్పోస్టులను ఏర్పాటు చేశామని చెప్పారు. చట్టానికి విరుద్ధంగా ఎవరు కూడా అక్రమంగా అడ్డదారిలో ఆవులను లేగ దూడలను తరలించాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకుంటారని చెప్పారు. ఆవులను లేగ దూడలను తరలిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందులో ముఖ్యంగా ఆవులను లేగదులను తరలించే వ్యక్తులు సంబంధిత అధికారుల ద్వారా ధ్రువపత్రం తప్పనిసరిగా పొంది ఉండాలన్నారు. అందులో ఎక్కడి నుండి తీసుకొస్తున్నారు ఎవరి వద్దకు తరలిస్తున్నారనేది కూడా స్పష్టంగా ఉండాలని వివరించారు. ఎలాంటి అనుమతి ధ్రువపత్రాలు లేని ఎడల అట్టి లేగదూడలు, ఆవులను స్వాదినపరుచుకుని గోశాలకు తరలించడంతోపాటు అట్టి వ్యక్తులపైన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అందరూ కూడా చట్టానికి లోబడి పండుగలను ప్రశాంతంగా జరుపు కోవసల్సిన అవసరం ఉందని సూచించారు. చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడంతో కోసం అక్కడ పోలీసు యంత్రం ఉంటుందని పోలీసులకు సహకరించి వాహనాలు ముందుకు వెళ్లాలని సూచించారు.

## మొక్కలు పెంచుదాం భూమిని కాపాడుకుందాం

– వి జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, జూన్ 05 (ప్రజాజ్యోతి) : నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ అభిషేక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్ని శేరిలింగంపల్లి నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గాలి, నీరు, నిప్పు, ఆకాశం, భూమి పంచభూతాలు, ప్రకృతిలో మనం బాధ్యతగా ఉంటే ప్రకృతి మనల్ని బాగా చూసుకుంటుంది. మనిషికి మాత్రమే సొంతం అనుకుంటే,మిగిలిన జీవరాసులకూ సమాన హక్కు ఉన్న ప్రకృతిని మనిషి మాత్రమే వాడుకుంటే మనిషి మనుగడకే ప్రమాదం అవుతుందని,ప్రకృతిని ప్రేమిస్తూ,పర్యావరణాన్ని రక్షిస్తూ,ముందుకు సాగితే,ప్రకృతి మన భవిష్యత్ తరాలకు సాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రాజశేఖర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, లత, రోజా, నాయకులు సయ్యద్, గౌస్, సంఘు, దేవేందర్, అమన్, బాలరాజు సాగర్, సందీప్ ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, నర్సింహ గౌడ్, టోనీ, విజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోండి' కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పలు సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోండి

– ఏడిఏ నూతన్ కుమార్



కల్ ర్. 5. జూన్. ప్రజా జ్యోతి : సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కలేర్ మండలం లోని బీబీపేటలో ఏడీఏ నూతన్ కుమార్ పర్యటించారు. ఈ మేరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ జరుగుతున్న తీరును ఏఈఓ కృష్ణవేణిని అడిగి తెలుసుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న సబ్సిడీ వివరాలు కిసాన్ కార్డ్ ప్రధానమంత్రి ఫసల్ బీమా ప్రధానమంత్రి యోజన. సబ్సిడీపై అందిస్తున్న సేంద్రియ ఎరువుల వివరములు అన్ని వివరంగా పొందపరచడం జరుగుతుందని వాటి వలన రైతులకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల పథకాలను ఒకే ఫార్మా రిజిస్ట్రేషన్ ద్వారా పొందవచ్చని తెలపడం జరిగింది కావున ప్రతి రైతు తమ విధిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పిలుపునిచ్చారు. క్షేత్ర అధికారులకు ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి ప్రతి రైతు వివరాలను తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వెంకటేశం, పీఏసీఎస్ కార్యదర్శి రామచందర్, యెన్నం అనిల్ రెడ్డి, మొసీన్. ఫిలిప్స్ మారపు సాయిలు, చంద్రశేఖర్, కిషన్, దీపక్, రైతులు తదితరులు పాల్గొన్నారు .

## గుంతల రోడ్లను పరిశీలించిన బిజెపి నాయకులు గుండె గణేష్ ముదిరాజ్



శేరిలింగంపల్లి, జూన్ 05 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్లోని విశ్వనాధ గార్డెన్ నుండి హెచ్ఎంటి స్వర్ణ పూరి కాలనీ, వెళ్లే రహదారి వెంబడి రోడ్డుపై అక్కడక్కడ గుంతలు ఏర్పడిన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాహన ధారులు పిర్యాదు చేయడంతో బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ గురువారం జానప్రియ వేస్ట్ సిటీ ఏర్పడిన గుంతలను పరిశీలించారు.అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలనీ కోరారు. వర్షా కాలం వచ్చినందు వల్ల గుంతలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉందని, వాహనధారులు ప్రమాధాల భారిన పడే అవకాశం ఉన్నందువల్ల అధికారులు వీలైనంత తొందరగా స్పందించి,రోడ్డు పై ఏర్పడిన గుంతలను పూడ్చివేయాలని డిమాండ్ చేశారు.అయన వెంట జాజేరావు రాము ఉన్నాడు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటు పడాలి

– చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య

– ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన జడ్జి





చేవెళ్ల జూన్ 05(ప్రజా జ్యోతి) : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా చేవెళ్ల కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భూతాపం తగ్గించుకుందామని పిలుపునిచ్చారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, సీనియర్ న్యాయవాదులు పాండు రంగారెడ్డి, బాలస్వామి, న్యాయవాదులు రాజశేఖర్, రామకృష్ణ, శివరాజ్, గిరి, అభిలాష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, సిహెచ్.రవీందర్, ప్రకాష్, పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్

– గురువారం వీఐపీ బ్రేక్ దర్శనంలో శ్రీవారికి రవీందర్ యాదవ్ ప్రత్యేక పూజలు

– రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ సర్కార్ పోయి.. బీఆర్ఎస్ పాలన రావాలని శ్రీవారికి మొక్కులు



శేరిలింగంపల్లి, జూన్ 05 (ప్రజాజ్యోతి) : తిరుమల శ్రీవారిని శేరిలింగంపల్లి నియోజకవర్గం యువనేత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. గురువారం వేకువ జామున వీఐపీ బ్రేక్ దర్శనంలో తిరుమల శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ పాలన పై ప్రజలు ఆగ్రహంతో వున్నారని వెల్లడించారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రేవంత్ విఫలం అయ్యారు అని తెలిపారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రము అభివృద్ధిలో పరుగులు పెట్టిందని చెప్పారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా కేటీఆర్ చేసి చూపించారని తెలిపారు. కేటీఆర్ కృషితో ఐటీకి కేరాఫ్ గా హైదరాబాద్ మారిందన్నారు.దాన్ని కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యింది అన్నారు. రేవంత్ సర్కార్ అభివృద్ధి చేయడం మరిచి.. పర్సెంటేజ్‌లపై పడ్డారు అని ఆరోపించారు. ప్రతి పనికి కమిషన్ పేరుతో వేదిస్తున్నారు అని ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు అని వెల్లడించారు. ప్రతి రంగాన్ని కుదెలు చేశారు అని విమర్శలు గుపించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం అయ్యింది అని అన్నారు. రైతులను, పింఛన్ దారులను, బీసీలతో పాటు సబ్బండ వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ వెంటనే రాష్ట్ర ప్రజలకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ సర్కార్ పోయి.. బీఆర్ఎస్ సర్కార్ రావాలి అని బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తిరుమల శ్రీవారిని మొక్కుకున్నట్లు వెల్లడించారు. వచ్చే ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుంది అని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# ఇల్లు లేని ప్రతి ఒక్క నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

– నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి – నిర్మాణానికి భూమిపూజ



కల్ ర్. 5 జూన్ ప్రజా జ్యోతి : సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని.

ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పోతాన్ పల్లి, గునుకుల కుంట, మాద్వార్, లింగనాయక్ పల్లి, లింగపూర్, హన్మంత్ రావు పేట,మాద్వార్ తండాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్లను ఖేడ్ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందన్నారు. ప్రతి ఒక్కరికి 6 కిలోల ఉచిత బియ్యం, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, హౌసింగ్ డీ.ఈ.ఈ. సతీష్ తివారి, ఏఈ సత్యనారాయణ,తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి, నగేష్, నారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, శ్రీకాంత్ రెడ్డి, కిషన్ నాయక్, సర్దార్ నాయక్, భూమయ్య, కృష్ణ ముదిరాజ్, సుంకె నాగరాజు పటేల్, మచ్కురి సంగమేశ్వర్, మారుతి, దస్త గౌడ్, రామా గౌడ్,మాదిగి రాములు, కృష్ణ గౌడ్, పిట్ల గోవింద్,బేగరి నాగయ్య, మయూరి, సాయిలు, ఖలీల్,రామాగౌడ్, మల్లా గౌడ్,బేగరి రాములు, వెంకట్ రెడ్డి, నర్సింహ రెడ్డి, గొల్ల రాములు, కృష్ణ, గోపాల్ కృష్ణ, రాజు, పులకంటి నర్సింలు కమల్, పండరీ, దూదేకుల హైమద్, శీను డాక్టర్, ఈగ విట్టల్, బక్కప్ప, యాదగిరి గౌడ్, మల్లన్న పటేల్, దుర్గా నాయక్, తుకారాం నాయక్, దేవుల నాయక్, సంతు, శంకర్, రాములు నాయక్, నర్సింలు, రాజయ్య, విఠల్, సంగమేశ్ మాజీ ఉప సర్పంచ్, ఉప్పరి జైపాల్, హన్మండ్లు, రామకృష్ణ, ప్రభు పటేల్, శంకరప్ప పటేల్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ పురస్కరించుకొని

# మొక్కలు నాటిన శాసనసభ్యులు డాక్టర్. పి.సంజీవరెడ్డి



ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి. వచ్చే తరాలకు పచ్చదనం. స్వచ్ఛమైన పర్యావరణం అందించాలి అది మన బాధ్యత



కల్ ర్. 5 జూన్ ప్రజాజ్యోతి : ప్రపంచ పర్యావరణ పరిరక్షణకు, మానవ మనగుడకు ప్రతి ఒక్కరూ మొక్కలు బాధ్యతగా పెంచాలని. ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని చక్రం బావి దగ్గర ఆయన మొక్కలు నాటారు. వాగు పరిసర ప్రాతంలో ఉన్న చెత్తను శుభ్రం చేశారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్లాస్టిక్ నిషేధం పై నినాదాలతో పట్టణ ప్రజలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగించకూడదని , చెట్లు నటుదాం పచ్చదనాన్ని పెంచుద్దాం, తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట, సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత తీసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మారికో లిమిటెడ్ వారి సఫోలా డ్యుయల్ సీడ్ కోల్డ్ ప్రెస్ చేసిన ఆయిల్స్







శేరిలింగంపల్లి, జూన్ 05 (ప్రజాజ్యోతి) : భారతదేశంలో ప్రముఖ ఎఫ్.ఎం.సి.జి.సి. కంపెనీ అయిన మారికో లిమిటెడ్, కొత్త సఫోలా కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్ శ్రేణిని ప్రారంభించడంతో తాముకూడా కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్ విభాగంలోకి ప్రవేశించినట్లు ప్రకటించింది. ఆరోగ్యకరమైన జీవనశైలి, హృదయ ఆరోగ్యంపై దృష్టి సారించిన పురాతన బ్రాండ్ అయిన సఫోలా, డ్యూయల్ సీడ్ కోల్డ్ ప్రెస్డ్ నూనెలను ప్రవేశపెట్టింది. ఇది రోజువారీ వంట కోసం జాగ్రత్తగా ఎంచుకున్న పదార్థాల పోషక ప్రయోజనాలను కలపడానికి రూపొందించిన ప్రత్యేకమైన డ్యూయల్ సీడ్ ఫార్మాట్. భారతీయ కుటుంబాలు వంటగదిలో తెలివిగా, చక్కని హృదయ ఆరోగ్యకరమైన ఎంపికలు చేసుకోవడంలో సహాయపడటానికి బ్రాండ్ యొక్క నిబద్ధతకు మరింత బలం చేకూరుస్తూ, సఫోలా ఆయిల్స్ పోర్ట్‌ఫోలియో యొక్క వ్యూహాత్మక విస్తరణను ఈ ప్రారంభమే తెలియజేస్తోంది.ఐదు దశాబ్దాలగా చక్కని గుండె ఆరోగ్యానికి మద్దతుగా నిలిచిన పరంపరతో, పెరుగుతున్న కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్ విభాగంలో సఫోలా ప్రవేశాన్ని తన నైపుణ్యపు ఒక సహజ విస్తరణగా చెప్పుకోవచ్చు. కోల్డ్ ప్రెస్డ్ నూనెలకు డిమాండు పెరుగుతోంది, ఎందుకంటే తుక్కువ టెంపరేచర్‌లో తయారు చేయడం వలవ సహజమైన రుచి, వాసన ఇంకా విత్తనాల పోషకాలు వీటిలో ఉంటాయి, అందువల్ల వాటి కోల్డ్ ప్రెస్డ్ ప్రక్రియ, రోజువారీ భోజనానికి అదనపు ఆరోగ్యాన్ని చేకూర్చుతుంది. మల్టీ-సోర్స్ వంటనూనెలలో తన అనుభవాన్ని విస్తరించడం ద్వారా,సఫోలా సింగిల్ సీడ్ డబుల్ సీడ్ కోల్డ్ ప్రెస్డ్ వేరియంట్లను మార్కెట్లోకి తీసుకువస్తోంది, అలాగే ఈ వృద్ధి చెందుతున్న విభాగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంటోంది.ఈ సందర్భంగా మారికో లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్-ఇండియా కోర్ బిజినెస్, ఆశిష్ గౌపాల్ మాట్లాడుతూ...కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్ రంగం భారతదేశంలో ఊపందుకోవడంతో, మరింత ఆలోచనాత్మకమైన మరియు విభిన్నమైన సమర్పణను పరిచయం చేసే అవకాశాన్ని మేము గమనించాము. సఫోలాలో, భారతీయ కుటుంబాల పెరుగుతున్న ఆహారపు అలవాట్లు మరియు పోషక ప్రాధాన్యతలను మేము అర్థం చేసుకున్నాము. కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్ యొక్క ఈ మా ప్రస్థానం, ఈ రంగంలో పాలుపంచుకోవడం మాత్రమే కాకుండా దానిని చురుకుగా రూపొందించడానికి కూడా అవకాశమిస్తోంది. సఫోలా వారి బలమైన హృదయ ఆరోగ్య ఈక్విటీ మద్దతుతో, నేటి వినియోగదారులు కోరుకునే వాటిని-ప్రామాణికత కలిగి క్రియాత్మక ప్రయోజనాలు అందించే ఇంకా వారు విశ్వసించగల నాణ్యతను అందించగల చక్కని స్థితిలో మేమున్నాము. దీనిని కేవలం పోర్ట్‌ఫోలియో విస్తరణ అనడం కంటే, వంటగదిలో రోజువారీ ఎంపికలతో ముందస్తు ఆరోగ్య సంరక్షణ మొదలుపెట్టే భవిష్యత్తును నిర్మించే దిశగా ఇంకా ఒక పెద్ద ముందడుగుగా భావించవచ్చు అని అన్నారు.

# ఘనంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం పుట్టిన రోజు వేడుకలు

– పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు





కూకట్ పల్లి, జూన్ 05 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. సత్యం శ్రీరంగం పుట్టిన రోజును పురస్కరించుకొని నియోజకవర్గంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజానోళ్ల లక్ష్మి, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ హాజరై కేక్ కట్ చేసి, పారిశుద్ద కార్మికులకు చీరలు పంపిణి చేసారు. బాలానగర్ డివిజన్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్, పులి శివ కుమార్ గౌడ్, గాజుల మహేష్ గౌడ్, ఓబిసి సెల్ చైర్మన్ నరేష్, యూత్ కాంగ్రెస్ బాలానగర్ డివిజన్ అధ్యక్షులు అర్షద్ సోను, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సూర్య ఆధ్వర్యంలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో అతిధులుగా ఏ ఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, కాంటెస్టెడ్ కార్పోరేటర్ దండుగుల యాదగిరి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం హాజరై కేక్ లు కట్ చేసి, పండ్లు పంపిణి చేసి, స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం పారిశుద్ద కార్మికులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య రాణి, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు మారుతీ, జోజమ్మ, భారతమ్మ, విజయ లక్ష్మి, జ్యోతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బందీగా బాలనరసింహ, మాదారి శ్రీను, తిరుపతయ్య, నరేష్, ఎల్లేష్ యాదవ్, నరసింహ యాదవ్, గణేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బాశెట్టి ప్రభాకరావు, బాణాల వెంకటేష్, చారి, మైసయ్య, బాలరాజు, నరేష్, అరుణ్ గౌడ్, నవీన్, అశోక్, సుధాకర్, శ్రీనివాస్, అనిల్, శ్రీలత, మహేందర్, ఎడ్ల రమేష్, రవి గౌడ్, రవి ముదిరాజ్, సత్యపాల్, కుమార్, మహేందర్, హేమంత్, శేఖర్ గజానంద్, శ్రీకాంత్ గౌడ్, సదా గౌడ్, రేణుక, సాయి భారతి, శంకర్ నాయక్, బాలకృష్ణ, అనిల్, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు జ్యోతి, స్వరూప గౌడ్, బండి సుధ, పవన్, జిబిన్, అంజి, పారిశుద్ద కార్మికులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ సోదరులు, తదిరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒక మార్పు - అభివృద్ధికి మలుపు

మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 5, ప్రజా జ్యోతి :

మెట్పల్లి పట్టణములో 100 ప్రణాళికలో భాగంగా , ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పట్టణంలోని చెరువు కట్ట పైన మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించి జూటు బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది
ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మాట్లాడుతూ, ప్రపంచ




పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్పల్లి పట్టణంలోని చెరువు కట్టపై మొక్కలు నాటి ప్లాస్టిక్ పై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన చేసి, జూటు బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు వాతావరణ మార్పులు, కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ నుంచి భూమిని కాపాడేందుకు చెట్లు నాటడం నీటిని అదా చేయడం ప్లాస్టిక్ వాడకం తగ్గించడమే సరైన మార్గం చిన్నచిన్న చర్యలతోనే పెద్ద మార్పు సాధ్యమవుతుందని తెలిపారు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని తెలిపారు మన భవిష్యత్తు కాదు ముందు తరాల భవిష్యత్తు కూడా మన చేతులే ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, సోమిడీ శివ టీఎంసీ నరసయ్య,నిజాం అశోక్,నరేష్, ఎస్ హెచ్ జి నెంబర్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

## అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల రూరల్,జూన్ 5, (ప్రజాజ్యోతి)
జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,మాజీ మంత్రులు రాజేశం గౌడ్,సుద్దాల దేవయ్య ,మాజీ జడ్పీటీసీ జితేందర్ రావు,గ్రామ నాయకులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లలు దాటినా అభిమానం




కొడిమ్యాల,జూన్ 05,(ప్రజాజ్యోతి):

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చొప్పదండి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బైరిశెట్టి సంపత్,గడ్డం జీవన్ రెడ్డి,సింగిరెడ్డి వినోద్ రెడ్డి అమెరికా లోని ప్రముఖ టైమ్ స్క్వేర్ బిల్డింగ్ పైన శుభాకాంక్షలు తెలుపుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

చొప్పదండి ,జూన్ 5 ( ప్రజా జ్యోతి):
చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినం పురస్కరించుకుని మండల



కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కేక్ కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 38 మంది రక్తదానం చేసి కరీంనగర్ ఆయుష్ రక్తనిధికి అందించారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భగవంతుని ఆశీస్సులతో భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మహేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజేశం, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పెరుమాండ్ల గంగన్న, వల్లాల కృష్ణహరి, ముద్దసాని రంగన్న, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, కడారి శంకర్, జక్కుల అనిల్, చుప్ప శ్రీనివాస్, పత్తిపాక నరేశ్, సత్తు శ్రీనివాస్, పెరుక శ్రీనివాస్, పెరుమాండ్ల రవీందర్, మారం శ్రీనివాస్ యాదవ్, కళ్లెం రవీందర్ రెడ్డి, ఈర్ల స్వామి, నల్లాల అఖిల్, కొత్తూరు అజయ్, ఒరుగుల శేఖర్, సముద్రాల మల్లేశం, కనుమల్ల రాజశేఖర్, గుంటి స్వరూపశ్యాం,చిలుముల స్వప్న, బత్తిని

# కొండగట్టులో ఘోర రోడ్డు ప్రమాదం

- హల్దీ ఫంక్షన్ ముగించుకొని పెళ్లికి ప్రయాణం
- కొండగట్టులో డీసీఎం వ్యాన్ ఢీకొన్న కారు
- నాలుగు నెలల బాబు మృతి

మల్యాల ,జూన్ 5 , ప్రజా జ్యోతి:
జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టులో పంచముఖ హనుమాన్ విగ్రహం వద్ద గురువారం ఉదయం 3 గంటల 30 నిమిషాలకు ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.మహారాష్ట్ర నాందేడ్ లో హల్దీ ఫంక్షన్ ముగించుకొని హుజురాబాద్ పెళ్లికి బయలుదేరిన వరుడి వాహనం ప్రధాన రహదారిపై ప్రమాదానికి గురైంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మహారాష్ట్ర నాందేడ్ కు చెందిన మహేష్ మెత్కర్ వివాహం హుజురాబాద్ చెందిన కవితతో నిశ్చయమైంది. బుధవారం హల్దీ ఫంక్షన్ ముగించుకొని హుజురాబాద్ కు వరుడు మహేష్ తో కుటుంబ సభ్యులు ఎర్టిగా కార్ లో బయలుదేరారు. తెల్లవారితే పెళ్లి ఉండగా ప్రమాదం ఆ కుటుంబాన్ని కోలుకొని దెబ్బతీసింది. వరుడు మహేష్ కుటుంబ సభ్యులతో బయలుదేరిన ఎర్టిగా కార్ పంచముఖ హనుమాన్ విగ్రహం వద్ద ప్రధాన రహదారిపై మామిడికాయల లోడుతో రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న డీసీఎం వ్యాన్ ను ఢీకొనడంతో ఆ కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. ఈ ప్రమాదంలో నాలుగు నెలల బాబు వాగేరి రుద్ర మృతిచెందగా వరుడు మహేష్ కుటుంబ సభ్యులు దినేష్ , శీతల్, మారు బాయ్ ,సోనాలి కి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తరలించారు.
మామిడికాయల లోడుతో ఉన్న డీసీఎం వ్యాన్ రోడ్డును పూర్తిగా దించకుండా పక్కకు ఆగి ఉన్నందున లైట్ ఫోకస్ పడి ఎదురుగా వస్తున్న ఎర్టిగా కార్ డ్రైవర్ ముందుగా ఉన్న డీసీఎం వ్యాన్ గుర్తించలేక ఢీకొని ఈ ప్రమాదం జరిగినట్లు ఘటన స్థలంలో ఉన్న స్థానికులు తెలిపారు. ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.
ప్రమాదాలకు నెలువుగా ప్రధాన రహదారి
జగిత్యాల్ కరీంనగర్ ప్రధాన రహదారి ప్రమాదాలకు నెలవుగా మారింది. వేలాది వాహనాలు ట్రక్కులు ట్రిప్పర్లతో రద్దీగా ఉండే ప్రధాన రహదారి రక్తశిక్తంగా మారుతుంది. జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారి రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్రం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంతో గత ఏడు సంవత్సరాల క్రితం ఫోర్ వే లైన్ సాంక్షన్ కాగా నిధులు కూడా మంజూరు అయ్యాయి. స్థానిక రైతుల నుండి వ్యవసాయ భూమి ఇండ్లను గుర్తిస్తూ వారికి ప్రతిఫలంగా డబ్బును కూడా కేటాయించారు. కొన్ని మండలలాలో సర్వే పూర్తి చేసిన అధికారులు మార్కింగ్ పూర్తి చేశారు. భూములను ఇండ్లను కోల్పోయిన వారికి డబ్బు చెల్లించకపోవడంతో ఎక్కడికక్కడే పోర్ వే రహదారి పనులు ఆగిపోయి ఉన్నాయి. తమ విలువైన భూములు రహదారికి కోల్పోవడంతో తాము నష్టపోతామని కొన్ని గ్రామాలలో రైతులు రాస్తారోకో ధర్నాలు నిర్వహించారు. 2015 సంవత్సరం సర్వే ప్రకారం రైతులకు డబ్బులు చెల్లించాలని కేంద్రం నుండి ఆదేశాలు రాగా తమ భూ సర్వే వేగవంతం చేయాలని సూచించారు. ఇది ఇలా ఉండగా టూవే రహదారిపై రద్దీ పెరగడం నియంత్రణ సూచికల బోర్డులు లేకపోవడం మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయకపోవడం వల్ల




2021లో నిర్వహించారు కాబట్టి 2021 భూ విలువల ప్రకారం తమకు డబ్బులు చెల్లించాల్సిందిగా పలు రైతు సంఘాల నాయకులు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ప్రజల నుండి భిన్న అభిప్రాయాలు రావడంతో పోర్ వే పనులు మూలనపడ్డాయి. గత వారం రోజుల క్రితం ఆర్ అండ్ బి అధికారులు ఉన్నతాధికారులతో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రధాన రహదారి పోవే పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ రైతులకు సర్ది చెబుతూ రైతులు ఒప్పుకునే విధంగా చర్యలు చేపడుతూ వారికి డబ్బులు చెల్లించి పోర్ వే పనులను తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలు పడిన రహదారి ఒకపక్క ఎదురుగా వస్తున్న లైట్ ఫోకస్ మరోపక్క వాహనదారులు ప్రధాన రహదారిపై డ్రైవింగ్ చేయాలంటేనే సంసిద్ధంలో పడుతున్నారు. రహదారిపై ప్రయాణం సాఫీగా చాగాలంటే పోర్ వే పనులు ప్రారంభించాలని లేనియెడల రహదారిపై ఉన్న గుంతలను పూడ్చి ప్రమాదం సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని వాహనదారులు ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

### జగిత్యాల అభివృద్ధి కి 70 కోట్ల నిధులు మంజూరు.

### రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా డబ్బులు బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం

జగిత్యాల్ టౌన్,జూన్ 5, (ప్రజాజ్యోతి)
తెలంగాణ రైజింగ్ 2047,100 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణ 9 వ వార్డు లింగం చెరువు వద్ద వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ నూకపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ జగిత్యాల పట్టణంలో కలపడం జరిగింది.జగిత్యాల చుట్టు గ్రామాల పరిసర ప్రాంతాలు కలపడం వల్ల అభివృద్ధి వేగంగా పెరిగింది.100 రోజుల ప్రణాళిక తో పట్టణం పారిశుద్ధ్యం పచ్చదనం.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో పట్టణం లో18వేల ఇండ్లకు ఉచిత కరెంట్.20వేల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. అభివృద్ధి సంక్షేమం రెండు సమానంగా రాష్ట్రం లో డబల్ బెడ్ రూం కలని లో దాదాపు సగం ఇండ్లకు సీసీ రోడ్లు పూర్తి అయ్యాయి.రాష్ట్రం ఎక్కడాలేని విధంగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం.పట్టణంలో 25 కోట్ల తో పనులు జరుగుతున్నాయి జగిత్యాల పట్టణం లో కలిపిన ప్రాంతాలకు 20



కోట్లు,స్పెషల్ గ్రాంట్ 50 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి.రాయికల్ పట్టణానికి 15 కోట్ల మంజూరు అయ్యాయి.జగిత్యాల ప్రజల పక్షాన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు కృషి చేస్తున్న.జగిత్యాల పట్టణంలో తాగు నీటి కోసం 36 కోట్ల తో పనులు జరుగుతున్నాయి.ఎస్కేఎన్ఆర్ కళాశాల లో తాగు నీటి ట్యాంక్ నిర్మాణం తో శంకుల పల్లె,పోచమ్మ వాడ,హనుమాన్ వాడ ఇతర ప్రాంతాలకు నీటి కష్టాలు తీరుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన,మాజీ కౌన్సిలర్ లు శ్రీలత రామ్మోహన్ రావు ఒంటిపులి రాము కోలగాని సత్యం క్యాదసు నవీన్ సిరికొండ రాజయ్య ఏఈ లు అనిల్ శరన్ టిపిఓ శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం అందజేసిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి

వీణవంక జూన్ 5:
(ప్రజాజ్యోతి )

వీణవంక మండలం బొంతుపల్లి గ్రామంలో భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి యూఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి విరాళంగా రూ 20,000 లను



బొంతపల్లి గ్రామప్రజల మహత్తరమైన ఉత్సవానికి తన అనుచరులచే అందజేశారు.బొంతుపల్లి గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పాడి ఉదయ్ నందన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దాసారపు ప్రభాకర్,మాజీ సర్పచ్ మహంకాళి రాజ్ కుమార్,చదువు మహేందర్ రెడ్డి,జితేందర్ రెడ్డి,జున్నుతుల జనార్ధన్ రెడ్డి,రత్నాకర్ రెడ్డి, నరహరి మల్లారెడ్డి,నల్లగోని రమేష్ గౌడ్,మర్రి శ్రీనివాస్, బావు సంపత్,వెన్నంపల్లి నారాయణ,అమృత ప్రభాకర్, సమ్మండ్ల చిట్టి,దాసారపు లోకేష్,వంశీకృష్ణ,తాళ్లపెల్లి కుమారస్వామి,మహంకాళి రాజు,బొంతపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి, పోచమ్మ తల్లి ప్రతిష్టాపన

వీణవంక జూన్ 5:( ప్రజాజ్యోతి )

వీణవంక మండల పరిధిలోని బొంతుపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి గ్రామదేవతల,పోచమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం ఉత్సవాలలో భాగంగా గురువారం గ్రామ దేవతలను ప్రతిష్టాపన వేదమంత్రోత్సవాల మధ్య జరిగింది.అలాగే పోచమ్మ దేవాలయంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కనుల పండుగగా జరుపుకున్నారు. గ్రామ దేవతల ప్రతిష్టాపనతో గ్రామం ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు.గ్రామ ప్రజల అందరి సహకారంతో జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జున్నుతుల జనార్ధన్ రెడ్డి,గ్రామ ప్రజలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.
గ్రామ దేవత ప్రతిష్టాపన లో పాల్గొన్న ప్రణబ్ బాబు



గ్రామదేవతల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు వారికి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. గ్రామ దేవతల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

### రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, జూన్ 05, (ప్రజాజ్యోతి)
భూభారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి వచ్చిన భూమి దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. గురువారం మానకొండూరు మండలం చెంజర్ల గ్రామంలోని జడ్పీ ఉ




న్నత పాఠశాలలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు తెలుసుకున్నారు. రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే భూభారతి చట్టము తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.
ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఆదేశించారు.
రెవెన్యూ సదస్సుల్లో రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.
ఈ సందర్భంగా ఒక రైతు తన భూ సమస్య గురించి చెప్పుకోగా.. ఉంచాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారుల ఆత్మీయ నేస్తం బాలభవన్

కరీంనగర్ బ్యూరో, జూన్ 05, (ప్రజాజ్యోతి)
చిన్నారులకు ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ నిస్తూ.. వారికి బాల భవన్ ఆత్మీయ నేస్తంగా మారిందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఆడిటోరియంలో విద్యాశాఖ, బాల భవన్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం నిర్వహించారు.45 రోజుల శిక్షణ శిబిరంలో సంగీతం, జానపద నృత్యం, శాస్త్రీయ నృత్యం, మృదంగం, కర్ర సాము, అబాకస్, డ్రాయింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, చెస్, యోగా అంశాల్లో నిపుణులు సుమారు 938 మంది చిన్నారులకు శిక్షణ ఇచ్చారు.ముగింపు వేడుకల్లో చిన్నారుల ప్రదర్శనలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి.
అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.బాల భవన్ శిక్షకులు




ఓపికగా చిన్నారులకు శిక్షణ నిస్తూ వారిలోని ప్రతిభను వెలికితీస్తున్నారని పేర్కొన్నారు. దీంతో విద్యార్థులకు కళలపై ఆసక్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యా నియంత్రణ అధికారి అశోక్ రెడ్డి, బాల భవన్ సూపరిండెండెంట్ మంజులా దేవి, ఇన్స్ట్రక్టర్ శ్రీధర్, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండంత అభిమానం...నిండు మనసుతో రక్తదానం

### ఎంపీగా రఘురాం రెడ్డి ఏడాది పూర్తయిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

### రక్తదానం చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, టీపీసీ మెంబర్ ఉమ్మినేని కృష్ణ

బోనకల్,జూన్05,(ప్రజాజ్యోతి): ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి తన ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఖమ్మంలో తల సేమియా చిన్నారుల కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మెగా రక్తదాన శిబిరాన్ని గురువారం నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరంలో మండలానికి చెందిన జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు,టీపీసీ మెంబర్ ఉమ్మినేని కృష్ణ రక్తదానం చేశారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుల్లో ఒకరిగా ఉన్న ఉమ్మినేని కృష్ణ గతంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అదే విధంగా పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా పలుమార్లు రక్తదానం చేశారు.అంతేకాక అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం,శస్త్ర చికిత్సల నిమిత్తం పేదలు ఎవరైనా ఆసుపత్రిలో ఉన్నారని తెలిసిన వెంటనే రక్తం అవసరం పడితే వెంటనే ఆసుపత్రికి వెళ్లి రక్త దానం చేయడం ఆయనలో ఉన్న




గొప్పతనం,ఎంపీ ఏడాది పాలన సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని రక్త దానం చేశారు.ఈ రక్తదాన శిబిరంలో గిడ్డంగులు చైర్మన్ రాయల నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,కాంగ్రెస్ నాయకులు కోటా రాంబాబు,ఎడ్లపల్లి సంతోష్,బాలసాని లక్ష్మీనారాయణ, మిక్కిలినేని నరేందర్,మంజుల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య పొంగులేటి కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కూరపాటి ప్రదీప్ మున్సిపల్ చైర్మన్ నీరజ,నల్లమల వెంకటేశ్వరావు,బేబీ స్వర్ణకుమారి తదితరులు ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న డాక్టర్ మట్టా.



సత్తుపల్లి జూన్ 5 (ప్రజా జ్యోతి).

రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గురువారం ఆయన పర్యటనలో భాగంగా వెళుతుండగా,సింగరేణి సమీపంలో ఓ వ్యక్తి ఆ చేతనంగా పడి ఉండటంతో గమనించిన ఆయన తన వాహనాన్ని ఆపి, పడిపోయిన వ్యక్తిని బయటికి తీసుకొచ్చి పరిశీలించి వెంటనే సింగరేణి వాహనంలో ఆసుపత్రికి తరలించారు. సకాలంలో ఆసుపత్రికి తరలించడంతో ప్రాణానికి ప్రమాదం లేకుండా జరిగింది. ఈ విధంగా అతనిని కాపాడటం పట్ల ప్రతి ఒక్కరు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# మానవ మనుగడకు మొక్కలే జీవనాధారాలు... ఎమ్మెల్యే రాగమయి.

సత్తుపల్లి జూన్5(ప్రజా జ్యోతి).

మానవ మనుగడకు మొక్కలే జీవన ఆధారాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం పట్టణ శివారులోని మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటేందుకు వేశ్య కాంతుల చెరువు దగ్గర ఏర్పాటు చేశారు. ముందుగా ఆమె పర్యావరణం పై ర్యాలీ తీశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ జీవితానికి మొక్కలు కచ్చితంగా ఆధారమని, అంతరించిపోతున్న అడవులను కాపాడుకోవాలని,రాబోయే తరానికి




మంచి పచ్చదనం, మొక్కలను పెంచి ఇవ్వకపోతే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ కొనుక్కునే పరిస్థితి వస్తుందని, అందుకనే మొక్కలను విరివిగా నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. అడవులు అంతరించి పోవడం వలన విపరీతమైన వేడి వస్తుందని, మనది సింగరేణి ప్రభావతి ప్రాంతం కాబట్టి ఎక్కువ మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, దూదిపాళ్ళ రాంబాబు, గఫార్, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటాలి

### మేయర్ పూనుకోలు నీరజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరపాలక సంస్థ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, జూన్ 5వ తేదీన ఖమ్మం నగరపాలక



సంస్థ పరిధిలో పచ్చదన కార్యక్రమాన్ని ప్రారంభించింది. దానవాయిగూడెం డంపింగ్ యార్డ్ వద్ద భారీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. చాలా సంవత్సరాలుగా చెత్తతో నిండిపోయిన ప్రదేశాన్ని బయో మైనింగ్ ద్వారా శుభ్రపరచి పచ్చదన పరిసరంగా మారుస్తున్నారు. ఈ ప్రక్షాళనలో భాగంగా, డంపింగ్ యార్డ్ ముందుభాగంలో 10 ఎకరాల భూమిని పచ్చని ప్రదేశంగా అభివృద్ధి చేశారు.ఈ కార్యక్రమానికి మేయర్ పూనుకోలు నీరజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య, ఐఏఎస్, ఉద్యాన అధికారి రాధిక , పర్యావరణ ఇంజినీర్, టిఎంసి సుజాత ,డిఎంసి సుజాత , శానిటేషన్ సూపర్వైజర్ సంబయ్య, గార్డెన్స్ సిబ్బంది సిబ్బంది, మేప్మా సభ్యులు, శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

# నేడు జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు నేడు శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎసాఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లో బ్రాంచ్ మేనేజర్, కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, అసిస్టెంట్ కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, కస్టమర్ సర్వీస్ మేనేజర్ సంబంధిత ఖాళీల ఉద్యోగాలకు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు, ఇంటర్, డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు అర్హులని, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం, సూర్యాపేట జిల్లాల యందు ఉన్నాయని, ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 35 వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం 54 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి :

నాటిన ప్రతి ఒక్క మొక్కను తప్పనిసరిగా సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ కోరారు. గురువారం 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఇల్లందుల పాడు చెరువులో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను మహిళా సంఘం, మున్సిపాలిటీ సిబ్బంది సహకారంతో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఇల్లందుల పాడు చెరువు కట్టపై సుమారుగా 800 లకు పైగా మొక్కలను నాటడం జరుగుతుందన్నారు. ఈ మొక్కలను అమృత్ మిత్రలు సంరక్షిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 31 వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరోజు ఒక కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా చెరువులో ఎలాంటి ప్లాస్టిక్ వ్యర్థాలు వేయవద్దని ప్రజలకు సూచించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, మున్సిపల్ అధికారులు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# జూన్ 17 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్

స్థానిక జూన్ 17 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు 3వ, 5వ, 8వ తరగతుల ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.2025–26 సంవత్సరానికి ఖమ్మం జిల్లాకు చెందిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ప్రవేశం అందిస్తున్నామని, 3వ తరగతి విద్యార్థులకు (29) సీట్లు, 5వ తరగతి విద్యార్థులకు (14) సీట్లు, 8వ తరగతి విద్యార్థులకు (14) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రవేశ దరఖాస్తు గడువు జూన్ 17 తో ముగుస్తుందని, ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జూన్ 20న ప్రాజెక్టు అధికారి అధ్యక్షతన ఐటీడీఏ భద్రాచలం ఆఫీసు నందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను తరగతి వారీగా లాటరీ పద్ధతిన ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఒక కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేయు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతాల్లో లక్ష యాభై వేల రూపాయల లోపు ఉండాలని అన్నారు.దరఖాస్తుకు కుల, నివాస ధృవీకరణ పత్రం, గత సంవత్సరం చదివిన పాఠశాల స్టడీ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు జత చేయాలని, ఆసక్తి గలవారు జూన్ 17 సాయంత్రం ఐదు గంటల లోపు ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం, రూమ్ నెంబర్ ఎస్ – 30, జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నందు దరఖాస్తులను సమర్పించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి.

### మాట ఇచ్చాం...ఇంటిని నిర్మించాం...

సత్తుపల్లి జూన్5(ప్రజా జ్యోతి).

ఆనాడు మాట ఇచ్చాం, మాటకు కట్టుబడి నూతన ఇంటిని నిర్మించాము, మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో సింగరేణి బ్లాస్టింగ్ తాకిడికి ఓ ఇల్లు పూర్తిగా ధ్వంసం కాగా, కిష్టారం గ్రామస్తులందరూ కలిసి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకువచ్చారు. వారు వెళ్లి పరిశీలించి ఉండటానికి కూడా అవకాశం లేకపోవడంతో, సింగరేణి తరఫున నూతన ఇంటిని నిర్మిస్తామని మాట ఇచ్చి, అదే మాట ప్రకారం ఇంటిని నిర్మించి గురువారం గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సింగరేణి అధికారులు ఇంటి నిర్మాణాన్ని చేపట్టినారని, అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఇటీవల శాంక్షన్ అయినా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఎన్నుకున్న ప్రభుత్వము అని,



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదల లబ్ధి పొందాలని, ఎన్నో ఏళ్లుగా మీ సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని,కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, అర్హులందరికీ కచ్చితంగా ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జిఎం శాలెం రాజు, పిఓ ప్రహ్లాద, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు,కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, నరుకుల్ల అప్పారావు, ఉడతనేని అప్పారావు గ్రామస్తులు,సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# అర్బన్ మలేరియా సిబ్బంది విధుల్ని పరిశీలించిన డి.ఎం.హెచ్.ఓ బి కళావతి భాయ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం అర్బన్ లోని మునిసిపాలిటీ ఆఫీస్ లోగల అర్బన్ మలేరియ స్కీం లో పనిచేస్తున్న సిబ్బంది విధుల్ని గురువారం ఉదయం 9.00గంటలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి ఆకస్మికంగా సంధర్శించారు. సిబ్బంది అటెండన్స్ పరిశీలించి హెల్త్ ఇన్స్పెక్టర్ మహ్మద్ మన్నన్, హెల్త్ అసిస్టెంట్ హరీష్, ఫీల్డ్ వర్కర్ రామకృషలతో కలిసి క్షేత్రస్థాయిలో అర్బన్ మలేరియ సిబ్బంది చేస్తున్న పనులను పరిశీలించారు. రోటరీ నగర్,లెనిన్ నగర్, సారధినగర్ ఏరియాలలోని మురికి కాలవలలో ఆంటీ లార్వల్ స్ప్రే ఆక్టివిటిని పరిశీలించారు. మురికి కాలవలు కూడా శుభ్రంగా ఉంచాలని, చెత్తా చెదారం లేకుండా చూడాలనే, వీధులన్నీ శుభ్రంగా వుండాలని, ప్రజల భాగస్వామ్యంతో ఇంటి పరిసరాలలో, ఓపెన్ ప్లాట్స్ లలో నీరు నిలవలేకుండా చూడాలని, పనికిరాని పాత్రలు, టైర్లు, విరిగిపోయిన బకెట్లు, కొబ్బరి బొండాలు ఇంటి పరిసరాలలో నిర్లక్ష్యంగా వదిలేయకుండా చెత్త కుప్పల్లో పడేయాలని, ఓవర్ హెడ్ ట్యాంకులు, సంపులు, డ్రమ్ములు, నీటితొట్ల మీద మూతలు పెట్టాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే పాటించాలని, దోమతెరలను వాడాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరం వచ్చినవారికి వెంటనే రక్తపూతలు సేకరించి మలేరియ, డెంగీ పాజిటివ్ గా నమోదైతే వెంటనే చికిత్స మొదలు పెట్టి ప్రతిరోజు పేషంట్ ను పరిశీలించాలని, పాజిటివ్ కేసు నమోదైన ఇంటిలో, మరియు ఆ ఇంటి పరిసరాలలో ఇండోర్ రెసిడ్యుయల్ స్ప్రే చేయించి ఇతరులకు దోమకాటు ద్వారా వ్యాధులు రాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో అందరూ క్షేత్రస్థాయిల్లో ఉండి విధుల్ని నిర్వర్తించాలని, కీటక జనీత వ్యాధులపట్ల అవగాహన కల్పించి ప్రజలను ఆరోగ్యంగా కాపాడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి తెలిపారు.




# మైనారిటీ గురుకుల కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి :

ఇల్లందు పట్టణంలోని మైనారిటీ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ ముదస్సార్ హుస్సేన్ అన్నారు. గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఎంపీసీ, బైపీసీ విభాగాలలో మైనారిటీ, నాన్ మైనారిటీలకు కొన్ని పరిమిత సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు నేరుగా మైనారిటీ కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని, తమ సర్టిఫికెట్లు అందచేయాలని కోరారు. ఇలాంటి అవకాశాన్ని ప్రతి పేద, మధ్య తరగతి వాళ్ళు సద్వినియోగం చేసుకువాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9666286874, 9866401175 నెంబర్లను సంప్రదించాలని కోరారు.



# ప్రతి మనిషి ప్రకృతిని కాపాడాలి

ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి :

ప్రస్తుత సమాజంలో ప్రతి మనిషి ప్రకృతిని కాపాడాలని ఇల్లందు ఏరియా ఎస్ఓటూ జిఎం రామస్వామి అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహణ, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని



వివిధ గనులు, విభాగాలతో పాటు జిఎం కార్యాలయంలో అధికారులు, సిబ్బంది కలిసి పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవావరణ వ్యవస్థ పునరుద్ధరణ అనే నినాదంతో సింగరేణి వ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తుందని పేర్కొన్నారు. మన చుట్టు ఉన్న పర్యావరణాన్ని కాపాడడంలో మనవంతుగా పరిసరాలతో పాటు మన మనసులను శుద్ధి చేసుకోవాలని సూచించారు. మనందరం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండేలా చుసుకోవాలని అందుకే చెట్లను విరివిగా నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. మనం నిత్యం వాడే వస్తువులలో ప్లాస్టిక్ ను సాధ్యమైనంతగా దూరంగా ఉంచాలని, పర్యావరణ రహిత సమాజాన్ని రాబోయే తరానికి అందించడానికి అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం (ఐఈడి) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ ఆర్వి. నరసింహరాజు, డిజిఎం (పర్సనల్) జివి. మోహన్ రావు, డిజిఎం సివిల్ రవికుమార్, పర్యావరణ అధికారి ధనుంజయ రెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, పర్చేస్ అధికారి దిలీప్, నాణ్యత అధికారి రామదాసు, యూనియన్ ప్రతినిధులు జె. వెంకటేశ్వర్లు, లచ్చిరామ్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి :

ప్రతి ఒక్కరూ భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రకా రెడ్డి కోరారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మొక్కలకు ప్రతి రోజు నీరు పోస్తూ వాటిని కాపాడడం వల్ల ప్రపంచంలో పర్యావరణాన్ని కాపాడుతూ ప్రజలతో పాటు జీవరాసులు బ్రతుకుతాయని, పల్లెలు, గ్రామాలు పచ్చదనంతో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు, న్యాయవాదులు దంతాల ఆనంద్, పెద్దూరి వెంకట నర్సయ్య, కలవల సుధాకర్, సిహెచ్. నవీన్, పొన్నం. అనిల్, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి:

రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన లక్ష్యమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఇల్లందు పట్టణంలో 20 మంది లబ్ధిదారులకు రూ. 6.70 లక్షలు, మండలంలో 54 మంది లబ్దిదారులకు రూ. 16.49 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలో అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కలిగిస్తుందన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి మండల రాము, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, నాయకులు గందె సదానందం, నాయకులు పులి సైదులు, జాఫర్, సుదర్శన్ కోరి, ఇబ్రహీమ్, సువర్ణపాక సత్యనారాయణ, తాటి బిక్షం, మున్నా, వారా రవి, నాగార్జున, మాజీ సర్పంచ్ లు పాయం స్వాతి, కల్తీ పద్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జూన్ 05(ప్రజాజ్యోతి ప్రతినిధి):
ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు.గురువారం ధరూర్ మండలం అల్వాలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనులను,క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇండ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్





మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలకు విడతల వారిగా 5 లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు.ప్రభుత్వం నిధులు అందిస్తున్నందున లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి అయ్యేవిధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాల్సిందిగా ఆదేశించారు.తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణ విధానాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు.ఇళ్ల నిర్మాణం 400 నుంచి 600 చ.అ.లోపు నాణ్యతతో, తక్కువ వ్యయంతో పూర్తి చేయాలనీ,లబ్ధిదారులకు సరళమైన డిజైన్,నిర్మించాలన్నారు. ప్రజలు మట్టి సమస్యను ప్రస్తావించిన నేపథ్యంలో,ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి అవసరమైన కేవలం మట్టిని స్వంత భూమిలో నుంచి తవ్వించుకోవడానికి ఎవరికెవరికీ మట్టి అవసరమో వారి జాబితాను తహసీల్దార్‌కు సమర్పించాలని,వాటికి సంబంధించిన చర్యలు తీసుకుంటామని అన్నారు.గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో 32 బేస్‌మెంట్ దశలో,2 రూఫ్ లెవెల్ దశలో ఉన్నాయని తెలిపారు.21మంది లబ్ధిదారులకు మొదటి విడతగా లక్ష రూపాయల నిధులు విడుదలయ్యాయని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.నిర్మాణ దశలను బట్టి దశల వారీగా లబ్ధిదారులకు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు.అధికారులు సమన్వయంతో పనిచేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్,హౌసింగ్ డి.ఈ నరేందర్,ఎ.ఈ ప్రకాష్,సంబంధిత అధికారులు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## హ్యుందాయ్ కార్ల మెగా టెస్ట్ సెంటర్

మొదటిపేజీ తరువాయి..

అత్యాధునిక కార్ల తయారీ సౌకర్యం(విద్యుత్ వాహనాలు సహా) ఉంటుంది. ఈ కంపెనీ జహీరాబాద్‌లోని నిమ్జ్‌లో 675 ఎకరాల్లో సుమారు రూ.8,528 కోట్ల భారీ పెట్టుబడులు పెట్టనుంది. రాష్ట్రంలో ముందుగా గ్లోబల్ ఇన్నోవేషన్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్(ఆర్ అండ్ డీ) సెంటర్‌ను మాత్రమే స్థాపించాలని హ్యుందాయ్ మోటార్స్ భావించగా, తాజాగా నిమ్జ్‌లో టెస్టింగ్ కార్ల తయారీ పరిశ్రమను కూడా ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. ఈ విషయాలను పరిశ్రమ వర్గాలు తెలుపుతున్నాయి. ఈ కంపెనీ రావడం వల్ల సుమారు 4,200 మంది స్థానిక యువతకు ఉ ద్యోగాలు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అలాగే కంపెనీ ప్రతినిధులు ఈనెలలోనే రాష్ట్రానికి రానున్నట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి.రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి తమ కంపెనీ తెలంగాణలో ప్రారంభించనున్న ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న ఆ సంస్థకు చెందిన ఇంజినీరింగ్ కేంద్రం పునరుద్ధరణ, విస్తరణ, ఆధునీకరణ ద్వారా హెచ్ఎంఐఈ భారత్ సహా ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మరింత మందికి ఉ పాధిని కూడా కల్పించనుంది. గతేడాది ఆగస్టులో దక్షిణ కొరియాలో రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహా ఉన్నతాధికారుల బృందం పర్యటించింది. పర్యటన సందర్భంగా సియోల్‌లో హ్యుందాయ్ మోటార్ కంపెనీ అధికారులతో ఆ బృందం సమావేశమయింది. గతంలోనే నిమ్జ్‌లో సుమారు రూ.3 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు హ్యుందాయ్ సంస్థ ముందుకు వచ్చింది.ఇప్పుడు మళ్లీ సీఎం రేవంత్ చొరవతో మరో రూ.5,528 కోట్ల పెట్టుబడులను పెట్టడానికి ఆ సంస్థ ప్రతినిధులు సిద్ధంగా ఉన్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర పెట్టుబడుల ప్రచార మంత్రివర్గ ఉపసంఘం ఇటీవల సమావేశమై కంపెనీ స్థాపనకు అనుకూలంగా పచ్చజెండా సైతం ఊపింది. ఈ పరిశ్రమలో ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్, ప్రొటో టైపింగ్ సిస్టమ్, పైలట్ టెస్ట్ ట్రాక్‌లు ఉ ండనున్నాయి.



## సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు: కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 05 :
రెవెన్యూ సంబంధిత భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు వేదికలుగా నిలువాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. రుద్రూర్ మండలం రాణంపల్లి, సాలూర మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులను కలెక్టర్ సందర్శించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్ లను, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను






వెంటనే పరిష్కరించాలని అన్నారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ సదస్సులకు హాజరై దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సుల్లో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ బృందాలకు హితవు పలికారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన మీదట క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉ ంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఈ ఏడాది నుంచే తరగతుల నిర్వహణ

### రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా

నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 05 :
ఆయా జిల్లాలకు కొత్తగా మంజూరైన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా మాట్లాడుతూ, జవహర్ విద్యా సంవత్సరం నుండే తరగతులు నిర్వహించాలని సూచించారు. తరగతి గదులు, నీటి వసతి, టాయిలెట్స్ వంటి కనీస





జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రస్తుత (2025-2026) విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా సూచించారు. పాఠశాల విద్యా శాఖ సంచాలకులు నర్సింహారెడ్డితో కలిసి గురువారం ఆమె ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యా శాఖ అధికారులతో నవోదయ విద్యాలయాలకు శాశ్వత ప్రాతిపదికన భవన నిర్మాణాల కోసం అనుకూలమైన స్థలాన్ని గుర్తించాలని కలెక్టర్లకు సూచించారు. ఇప్పటికే స్థల నిర్ధారణ పూర్తయిన జిల్లాలలో నవోదయ విద్యాలయాల భవన నిర్మాణాలకు చొరవ చూపాలన్నారు. శాశ్వత భవనాలు సమకూరే వరకు అందుబాటులో ఉన్న తాత్కాలిక భవనాల్లో ఈ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. చిన్నచిన్న మరమ్మతులు, ఫర్నీచర్ వంటి వాటి కోసం ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరు చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మృతి

మొదటిపేజీ తరువాయి..

చేసింది. ఇటీవల రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో యువకుడి మరణంపై రెండు వారాల్లో సమాధానం చెప్పాలంటూ నోటీసులు ఇచ్చింది. పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఎన్‌హెచ్‌ఆర్సీ పరిగణలోకి తీసుకుంది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న జాతీయ మానవ హక్కుల సంఘం.. ప్రభుత్వానికి నోటీ-సులు జారీ చేసింది.అలాగే ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ డీజీపీకి కూడా ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీ-సులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని కోరింది. మీడియా కథనాల్లో విషయాలు నిజమైతే, బాధితుడి మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించినట్లు-గా భావించాల్సి వస్తుందని కమిషన్ పేర్కొంది.

## ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

చిత్తూరు జిల్లా మదనపల్లి టౌన్‌కు చెందిన కంపెనీ నిర్వాహకుడు మంజునాథ్ ఇథనాల్ కంపెనీ తెచ్చిన మంట 12 మంది గ్రామాల రైతులు పిల్ల, జల్ల, గూడు విడిసిన పక్షులా బతుకులు ఛిద్రమయ్యాయి. ఈ దుస్థితికి తెచ్చిన యజమానిపై గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు.



ఇథనాల్ కంపెనీ వద్దని పలుసార్లు జిల్లా కలెక్టర్‌కు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా మాపై, మా 12 గ్రామాల రైతులపై చిత్తశుద్ధి లేకుండా కంపెనీకి వత్తాసు పలికే అధికారులు, నాయకులపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు- తెలుస్తోంది. ఈ సంఘటనలో 40 మంది రైతులపై కేసులు నమోదు కాగా గురువారం గద్వాల కోర్టులో హాజరు పరచి 12 మంది చిన్న ధన్వాడ, పెద్ద ధన్వాడ గ్రామాలకు చెందిన జయరాం రెడ్డి, రెహమాన్, నాగరాజు, కురువ చెన్నయ్య, డీలర్ నాగరాజు, నరసింహ, కురువ నారాయణ, కురువ శివన్న, కొంకల నరసింహ, కెఎంఎస్ శ్రావణ్, వీరన్న, రాజేంద్ర ప్రసాద్ అ నే రైతులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

# ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాల ఉత్పత్తి

మొదటిపేజీ తరువాయి..

నెలకు 2 ఫ్యూజ్‌లేజ్‌లు ఉమ్మడి సంస్థ అందించనుంది.భారత్‌లో తమ ఉత్పత్తిని బలోపేతం చేయడంలో ఇది నిర్ణయాత్మక అడుగని డసో ఏవియేషన్ ఛైర్మన్ అండ్ సీఈవో ఎరిక్ ట్రాపియర్ తెలిపారు. భారత రక్షణ రంగంలో తమ సేవలను విస్తరిస్తున్నందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం రఫేల్ విస్తరణకు మరింత దోహదం చేస్తుందని, అంతేకాకుండా నాణ్యమైన సేవలు అందిస్తూ సైనిక అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.భారత రక్షణ రంగ చరిత్రలో ఈ ఒప్పందం ఓ మైలురాయిగా నిలుస్తుందని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెట్ సీఎండీ సుకరన్ సింగ్ తెలిపారు. డసో ఏవియేషన్ సంస్థతో చేసుకున్న ఈ ఒప్పందం టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సామర్థ్యాలను గుర్తు చేస్తుందని అన్నారు. భారతదేశ వైమానిక వ్యవస్థ అభివృద్ధి, పురోగతిని ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుందని అన్నారు. ఇప్పటికే టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఎయిర్ బస్, బోయింగ్ కంపెనీల విడి భాగాలు తయారు చేస్తోంది.
మరోవైపు యుద్ధ విమానాల తయారీ దిశగా హైదరాబాద్ పరిశ్రమలు ముందడుగు వేశాయి. తేజస్ మార్క్-1ఏలో 5 భాగాలు ఉంటే అందులో మధ్య భాగాన్ని హైదరాబాద్ నగరంలోని వెమ్ టెక్నాలజీస్ డెవలప్ చేసింది. ప్రస్తుతం మరింత అధునాతన తేజస్ మార్క్-1ఏ కి మధ్య భాగాన్ని సిద్ధం చేశారు. మొదటి ఉ త్పత్తిని మే 30న హెచ్ఏఎల్‌కు అందజేశారు.



## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి.ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపుర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు- లక్ష్మి నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి -టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్‌జీ, ఎస్‌టీ-ఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపుర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపుర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ-కి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ- సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు- బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో అగ్రనేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు.

# స్థానిక ఎన్నికలకు కేబినేట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్‌కు ఆమోదించింది. ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ చర్చించింది. అధికారుల కమిటీ నివేదికపై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, ఆరోగ్య భద్రత సహా..పెండింగ్ బిల్లుల అంశాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ అథారిటీ-ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళా సంఘాలకు బీమా నిధుల విడుదలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది.



కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ- కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్‌గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరుగనుంది. ఈ సందర్భగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967